ఆదివారం
నవ వారంతపు రసాత్మక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

13-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 193 పేజీలు: 10+4 వెల: 6.50


## జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు

## బంగ్లా జనపనార ఉత్పత్తులపై భారత్ నిషేధం

5లో

# సాఫీగా 'స్త్రీ శక్తి'

### మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అంతా సిద్ధం

### ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

### సిబ్బందికి పూర్తి సాంకేతిక శిక్షణ

### 15 నుంచి ప్రారంభం కానున్న కొత్త పథకం: సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో స్త్రీశక్తి సన్నద్ధతపై అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్ట్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఎపిఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సిఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సిఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించేలా ఈపోస్ మిషన్లకు జీపిఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తికావాలి. అవసరమైనచోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటుచేయాలి. ప్యాసింజర్లకు >>2



మంగళవారం పులివెందులలో ఓటు వేయడానికి వచ్చిన స్థానికులు

# బాక్సుల్లో తీర్పు భద్రం

## ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగస్టు 12:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టే. అభ్యర్థుల పత్రాలు లాక్కో వడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద >>2

## ప్రశాంతంగా ముగిసిన జడ్పిటిసి ఉప ఎన్నికలు

### పులివెందులలో ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ హౌస్ అరెస్టు

### ఒంటిమిట్టలో ఉద్రిక్త వాతావరణం

**కడప, ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** స్వల్ప ఘటనల మినహా మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలపోలింగ్ ప్రశాంతంగాముగిసింది. పులివెందులలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిలను హౌస్ అరెస్టు చేయగా ఒంటిమిట్టలో వైఎస్సార్సీ నేతలు వర్సెస్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నట్టుగా పోలింగ్ జరిగింది. పులివెందులలో పోలింగ్ ప్రశాంతంగా జరగగా, ఒంటిమిట్టలో మాత్రం కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల వైసిపి, టిడిపి నేతలు పరస్పర వాగ్వాదం చేసుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సాలాబాగులోని 29, 30 పోలింగ్ కేంద్రాలకు వెళ్లారని తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఎస్పీ రంగప్రవేశం చేసి అక్కడ >>2

## రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

2లో

## హాస్టళ్ల నిర్వహణకు రూ. 300 కోట్లు విడుదల

### -మంత్రి వీరాంజనేయ స్వామి

**విజయవాడ. ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** హాస్టల్స్ నిర్వహణ, నూతన హాస్టల్స్ నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ, వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. హాస్టల్స్‌లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నా >>2

## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్: ప్రియాంక

5లో

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

### కూటమి సర్కార్‌లో టిడిపి విధేయులకే ఎక్కువ పదవులు

### నాదెండ్ల బ్రహ్మం, పోతుల బాల కోటయ్య, కమ్మరి పార్వతి ప్రభృతులకు చోటు

### బిజెపికి దక్కిన తెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ పదవి

### జనసేనకు జానపదకళల అకాడెమీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్లకు సంతృప్తి కలిగిస్తూ ప్రభుత్వం నామినేటెడ్ పదవులను కట్టబెట్టింది,గత శాసనసభ ఎన్నికలో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల బరినుంచి తప్పుకున్న పలువురు టిడిపి ప్రముఖులకు ఈ పర్యాయం అవకాశం లభించింది.మొదటి నుంచి టిడిపిని నమ్ముకున్న ప్రముఖుల్లో పార్టీ తెలుగుదేశం సామాజిక మధ్యమం, తెలుగునాడు విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మంకు కమ్మ కార్పోరేషన్ పదవి దక్కింది.అమరావతి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పోతుల బాలకోటయ్య నామినేటెడ్ పదవి దక్కింది.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ పదవి బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్)కు దక్కింది. కూటమి పక్షాల్లో జానపద కళలు సృజనాత్మకత అకాడమీ - వంపూరు గంగులయ్య - పాడేరు - జెఎస్పి దక్కింది, ఎస్సీ కారోషన్ బాధ్యత టిడిపి వీరవిదేయుడు ఆకే పోగుకు దక్కింది. ఎపిలో 31 నామినేటెడ్ పోస్టు ప్రభుత్వం భరీ చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది, ఓసి 6, బీసీ 17, ఎస్సి 4, ఎస్టీ 1, మైనార్టీ 2 కేటాయించారు.ఇందులో టిడిపికి 26, జనసేనకి 3, బిజెపికి 2 పదవులను ఇచ్చింది.అయితే టిడిపికి కేటాయించిన ఒక నామినేటెడ్ పదవిని చివరి క్షణంలో అమరావతి బహుజన ఎజెఎసికి చెందిన బాల కోటయ్యకు కేటాయించింది. గత ఎన్నికల్లో ఆయన తిరువూరు టిడిపి సీటును ఆశించి భంగపడ్డారు.ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ - కొడుమూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు - పోతుల బాల కొట్టయ్య - నందిగామ,ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ అధ్యక్షునిగా బ్రహ్మం చౌదరి - గురజాల, ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - సి.ఎస్. త్యాగరాజన్ - చిత్తూరు,ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - డి. విక్రమ్ సింగ్ - కర్నూలు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్‌కి దాసరి శ్రీనివాసులు - తిరుపతి బిజెపికి కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ - గుంటసల వెంకట లక్ష్మి దెందులూరు - జెఎస్పి ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరే సూర్యవంశీ సంక్షేమ,అభివృద్ధి సంఘం - హరికృష్ణరావు హనుమంతకరి - తాడిపత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి - పాణ్యం- టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ,వక్కలిగర, కుంచిటిగ సంక్షేమఅభివృద్ధి సంఘం - లక్ష్మీనారాయణ - మడకశిర ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ >>2

## ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య

### విద్యాహక్కు చట్టం కింద కోటా సీట్ల భర్తీకి అదనపు నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని పేద విద్యార్థులకు తీపి కబురు తెలిపింది. ఆర్థికంగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్దులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు ఎపి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించి విద్యాహక్కు చట్టం కోటా సీట్లభర్తీకి అదనపు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టంకింద పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యనందించేందుకు 25శాతం సీట్లను కేటాయిస్తుంది. అయితే, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ >>2

## తిరుపతి కేంద్రంగా ఆధ్యాత్మిక కారిడార్

### బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**తిరుపతి, ఆగస్టు12. ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న సంక్షేమపథకాల స్ఫూర్తితో ఎపిలో బిజెపిని సంస్థాగతంగా బలపరచడానికి ఒక రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తల శ్రమ వృధాకానివ్వబోనని భరోసా నిచ్చారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్ సిటీ పథకం క్రింద అభివృద్ధి చేయడానికి, అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికనగరం తిరు పతిని కేంద్రాంగా చేసుకుని ఆధ్యాత్మిక కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులను ఇతర >>2

## షెడ్యూలు ప్రకారం పోలవరం పనులు

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి 2027 డిసెంబర్ నాటికి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. తెలిపారు. గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్2 దయా ఫ్రంవాల్‌ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తిచేశామనిస్పష్టం చేశారు. >>2

## రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

### ఒడిశా, పంజాబ్‌లోనూ ఏర్పాటు

### కేంద్ర కేబినెట్ నిర్ణయం



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మొత్తంగా రూ.4594కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఏపీలో అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ సంస్థ రూ.468 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ కేంద్ర కేబినెట్ నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. తద్వారా 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా మారనున్నాయని కేంద్రంతెలిపింది. ఎలక్ట్రానిక్‌తయారీ ఎకో >>2

## జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

### ఎసిబి కోర్టుకు సమర్పించిన అనుబంధ ఛార్జిషీటు-2లో సిట్

### అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు పాత్ర కూడా..

### పలు డిస్టిలరీలతో జరిపిన చర్చల వివరాలు వెల్లడించిన సిట్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌లో మాజీ సిఎం జగన్ పాత్ర ఉందని స్పష్టం చేసింది. ఈ కథంతా ఆయన ఆదేశాలతో, ఆయన అనుమతి జరిగిందని వాదిస్తుంది. సోమవారం సిట్ అనుబంధ చార్జ్‌షీట్-2ను విజయవాడ ఎసిబి కోర్టుకు సమర్పించింది.ఈ నివేదికలో జగన్ కనుసన్నల్లోనే లిక్కరు కొనుగోళ్ల జరిగినట్లు ప్రస్తావించింది. ఆధారాలను నిందితులు పక్కాప్రణాళికతో ధ్వంసం చేసినట్లు సిట్ గుర్తించింది. దీంతో మాజీ సిఎం జగన్‌కు ఉచ్చుబిగుస్తుంది. అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఇందులో పాత్ర ఉన్నట్లు అనుబంధ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఫోన్ నంబర్ల ఫోరెన్సిక్‌విశ్లేషణలోనూ నిందితులమధ్య జరిగిన సంభాషణలు, సంక్షిప్త సందేశాలు, ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ సమావేశమైందనేదిసైతం బహిర్గతమైంది. ఎవరికి ఎంతెంత మద్యం ఆర్డర్లు ఇచ్చారనే వివరాలు తెలియజేసే ఓఎస్ దస్త్రాలు, అనుబంధ పత్రాలు మార్చేయడం, అందులోని వివరాలను ధ్వంసం చేయడంపై చర్చించేందుకు 2023 నవంబరు 2న వడ్డేశ్వరంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సత్యప్రసాద్, అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి,నాటి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి కలుసుకున్నారని సిట్ తన నివేదికలో పేర్కొంది. గోవిందప్ప బాలాజీ ఫోన్ నంబరుతోనూ లొకేషన్ పరిశీలించగా 2023 సెప్టెంబరు 14 న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, అవినాష్, వెంకటేష్‌నాయుడుతో గోవిందప్ప బాలాజీ ఉన్నారు. ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి పిఎ మల్లేశ్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపగా ఎస్‌ఓఎం డిస్టిలరీస్, బ్రూవరీస్ అధ్యక్షుడు దివాకరన్‌తో జరిపిన సంభాషణలు బయటకు వచ్చాయి. వీటి ఆధారంగా మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి ప్రభావవంతమైన వ్యక్తిగా తేలింది.

బూనేటి చాణక్య, విజయసాయిరెడ్డి బెదిరింపుల కారణంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని ఓం సన్స్ లిమిటెడ్ డిస్టిలరీలో పనిచేసే జయరాం ఫోన్ సంభాషణతో బయటపడింది. ఓం సన్స్ ఉన్నత కార్యనిర్వాహకులతో జయరాం చేసిన వాట్సప్ చాట్‌లను పునరుద్ధరించగా నిందితుల ఒత్తిడి కారణంగా వారికి భారీ మొత్తంలో నగదు ఎలా అందజేశారో తేలింది. రాజ్ కెసిరెడ్డి, అతని సహచరుల నుంచి ముడుపుల స్వీకరణ, ఆర్థిక అవకతవకలు, ముడుపులు దాచడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా అధికారిక మద్యం సరఫరా ఆర్డర్లను తారుమారు చేసేందుకు, నాశనం చేయడానికి వ్యూహాలపై చర్చించడానికి తాడేపల్లిలో 2024 జనవరిలో సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాలకు ధనుంజయరెడ్డి హాజరైనట్లు సెల్‌టవర్ డేటా, సాక్షుల వాంగ్మూలాల ద్వారానిర్ధరించారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు ప్రణాళికరూపకల్పన, అమలులో ఆయన ప్రమేయంఉంది. వైఎస్సార్సీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి మద్యం ముడుపుల వార్‌రూమ్‌లో ఉన్నారని >>2

## రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

### నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై సిఎం సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఎడిసి అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాసనగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సిఎం >>2

## వచ్చే ఐదు రోజులు భారీ వర్షసూచన

### వాయుగుండం ఏర్పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఆ తర్వాత అది వాయుగుండంగా బలపడి శనివారం నాటికి తీరం దాటొచ్చని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, ఇతర వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. బుధవారం నుంచి శనివారం వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మంగళవారంఅల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల సాధారణ నుంచి భారీ వర్షాలు కురిసాయి. సోమవారం రాత్రి నాటికి కాకినాడ జిల్లా రౌతలపూడిలో అత్యధికంగా 42.2 మిల్లీమీటర్లు, అల్లూరి జిల్లా పెదబయలులో 41 మిల్లీమీటర్లు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 40.2మిల్లీమీటర్లు, గుంటూరు జిల్లా బేతపూడిలో 38 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు శివారుకు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కూడలి పల్లంపల్లి లో లెవెల్ కాజ్వే మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు వైరా ఏటికి భారీగా వరద నీరు >>2



మంగళవారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీ, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలె ప్రభృతులు

# సాఫీగా 'స్త్రీ శక్తి'

>> సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా..**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్టు 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు.



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మంగళవారం న్యూఢిల్లీలో 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'లో పాల్గొన్న దృశ్యం

# బాక్సుల్లో తీర్పు భద్రం

>> నుండి ఇరువర్గాలవారిని పంపించారు. ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాల యందు 10601 ఓట్లు ఉండగా 80 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్సార్సీపీ నేతలు విమర్శించారు. కొన్ని బూత్‌ల్లో వైఎస్సార్సీపీ వర్గీయులు రిగ్గింగ్ చేస్తున్నారన్న సమాచారంతోనే తాము బూతుల వద్దకు వెళ్లాం తప్ప ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని టిడిపి నేతలు మీడియాకు వివరించారు. పులివెందులలో మొదటిసారి ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం చర్చనీయాంశంగామారింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలోను ఇక్కడ ఏకగ్రీవాలు జరిగేవి. ఈసారి అందుకు భిన్నంగా ఎన్నికలు జరగడం చర్చనీయాంశం అయింది. కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టి ఎన్నికలను పర్యవేక్షించారు. కడప ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పులివెందులలోని వైఎస్సార్సీపీ కార్యాలయానికి వెళ్లి అక్కడున్న ఆ పార్టీ కార్యకర్తలను వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడంతో కార్యకర్తలు తిరగబడ్డారు. దీంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. గత సాధారణ జిల్లా పరిషత్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు ఏకగ్రీవంగా కాగా ఈ ఉప ఎన్నికలు మాత్రం పోలింగ్ సజావుగా సాగింది. పోలింగ్ సరళిని పరిశీలిస్తే అధికార పార్టీకి రెండు చోట్ల విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

>> తేలింది. వైఎస్సార్సీపీ తరఫున ఎన్నికల్లో డబ్బులను పంచేందుకు రాజ్ కెసిరెడ్డి నుంచి లంచాలు స్వీకరించారని సిట్ తన నివేదికలో తెలిపింది. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌ల మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లోకేషన్లను పరిశీలించగా 2023 జూలై 1న సైమన్ ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.

అదే రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72 లో వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌ల మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లోకేషన్లను పరిశీలించగా 2023 జూలై 1న సైమన్‌ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72లో వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు.

# ఆధ్యాత్మిక కారిడార్

>> శాఖలకు బదలీ చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర బిజెపి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఉదయం 'సారథ్యం'కార్యక్రమంలో పాల్గొనేందుకు మాధవ్ తిరుపతికి చేరుకున్నారు. ఉదయం ఆయన నగరంలోని బైరాగిపట్టెడలో ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ ఉద్యానవనం వద్దకు వచ్చారు. ఆయనకు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్, మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృధ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్, రాటకొండ విశ్వనాథ్, అక్కినపల్లి మునికృష్ణయ్య తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన లీలామహల్‌కూడలికి చేరుకున్నారు. అక్కడ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసిపుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి నగరవీధుల్లో భారీప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కచ్చపి ఆడిటోరియంలో జరిగిన సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాధవ్ మాట్లాడారు. తిరుపతిని పూర్తిస్థాయిలో కేంద్రం 100కోట్ల రూపాయలు స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

>> బెదిరింపులు, పోలీసులు చూడనట్టు చూడటం! ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. పులివెందులలోనే 11 మంది, ఒంటిమిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ 'లక్కీ నంబర్' అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో దాఖలైనందనే స్పష్టత ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఇక భయంలో లేరనేది ఈ ఎన్నికలు చాటాయని అన్నారు. ఓటమి భయం ముందే పసిగట్టి వైఎస్సార్సీపీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమిషనర్ టిడిపికి అనుకూలంగా వ్యవహరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నీలం సాహ్ని గారు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపోకూడదు అని గుర్తుచేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయభ్రాంతులులేకుండా దాదాపు 85శాతం పోలింగ్‌జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. వైఎస్సార్సీపీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇదిఆరంభమని, పార్టీశ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

# వర్షసూచన

>> చేరింది. బాపట్లజిల్లా చీరాలలో భారీ వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన జోరున వర్షం కురిసింది. దీంతో చీరాల పట్టణంలోని ప్రధాన రహదారులలోకి భారీగా వర్షపునీరు చేరి చెరువులను తలపించాయి. ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రేపు పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. ఎల్లుండి వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో బుధ, గురు వారాల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీనెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ప్రైవేటు స్కూళ్లలోఉచిత విద్య

>> సీట్ల భర్తీకోసం గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 1వ తరగతిలో కేటాయించిన 25శాతం సీట్లలో మిగిలిన ఖాళీల భర్తీకి అదనపు నోటిఫికేషన్ విడుదలైంది. విద్యాహక్కు చట్టం- 2009 ప్రకారం.. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలి. ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం.. ప్రైవేట్ స్కూళ్లు తమ 1వ తరగతి సీట్లలో 25 శాతం సీట్లను వెనుకబడిన వర్గాల (ఎస్సీ,ఎస్టీ.బీసీ), ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్), అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగ పిల్లల కోసం రిజర్వ్ చేయాలి. ఈ సీట్ల కేటాయింపు లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. ఇది పారదర్శకతను నిర్ధారిస్తుంది. ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లో 2022-23 నుంచి అమలులో ఉంది. మరోవైపు ఎపి ట్రిపుల్ ఐటి నోటిఫికేషన్ 2025 కూడా విడుదలై.. దరఖాస్తు ప్రక్రియ కొనసాగు తోంది. రాష్ట్ర సిలబస్ స్కూళ్లకు జూన్ 1, 2025 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి కావాలి. సీబీఎస్ఇ, ఐసీఎస్ఇ, ఐబీ స్కూళ్లకు ఏప్రిల్ 1, 2025 నాటికి 5 సంవత్సరాలు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5లక్షలకు మించకూడదు.

**దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాశ్వత నివాసిగా ఉండాలి.**

ఆన్‌లైన్‌లో ధరఖాస్తుకు ముఖ్యమైన తేదీలు, దరఖాస్తుల స్వీకరణ వివరాలు ఇలా ఉన్నాయి, ఈ రోజు నుంచి ఈ నెల 20వరకు అర్హత నిర్ధారణ, 25న ఫలితాలు వెల్లడిస్తారు, 31న అడ్మిషన్ ఖరారు చేస్తారు,

# పోలవరం పనులు

>> మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్2 డయా ఫ్రంవాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా ధయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తవుతుందన్నారు.

# రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహించిన రెండు జడ్పిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకువెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పిటిసి స్థానాలు గెలిచి సిఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరపున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజి, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్లపై వైఎస్సార్సీపీ మూకలు రౌడీయిజం, దుర్భాషలాడడం చేశారని తెలిపారు. పెన్షనర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళితే వైఎస్సార్సీపీ మూకలు బెదిరించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే పార్టీ అమర్నాథ్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇక్కడ ఏం పని అనడం హాస్యాస్పదమన్నారు.

# రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

>> స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్టులు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సిఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సిఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

## బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు

### విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘటన

**విశాఖ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పదిహేడేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించివ్యక్తిపై విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..స్టీల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన బాలిక మంగళవారం సాయంత్రం షటిల్ ఆడుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పార్కింగ్ దగ్గర స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అసభ్య పదజాలాలతో బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లి దండ్రులకుతెలియజేసింది. బాలిక తల్లిదండ్రులు స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# వారం - వర్జ్యం

13-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి ఉ.6.36, పంచమి తె.4.24
ఉత్తరభాద్ర ఉ.10.32
వర్జ్యం : రా.9.48-11.19
దు.ఉ.11.48-12.39
శుభసమయం: ఉ.6.45-7.30, సా.6.30-7.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది, ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** శుభకార్యాలలో బంధు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు లాభం.

**సింహం:** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య :** ఆర్థికపరమైన లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు.

**వృశ్చికం:** ఇంటియందు శుభకార్యాల ప్రసాత్వన వుంటుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఓర్పు, నేర్పులతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**మకరం:** భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. బంధువు నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** రావలసిన పాతబాకీలు వసూలవుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం.

**మీనం :** సన్నిహితులనుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో తొలి రైల్వే లోకోపైలట్‌గా అమల కుమారి

## 29మందికి లోకోపైలట్ పదోన్నతులు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఇటీవల జరిగిన లోకో పైలట్‌ల పదోన్నతులలో అమల కుమారి అనే మహిళ సైతం రైల్వే లోకోపైలట్‌గా ఎంపికయ్యారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, సీనియర్ డిఇఇ (టిఆర్ఎస్ఓ) సి వీరయ్య, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్‌లు అమల కుమారికి లోకోపైలట్ నియామక పత్రాలు అందచేశారు. ఆర్ఆర్‌బి 2019బ్యాచ్‌కి చెందిన అమల కుమారి శిక్షణ అనంతరం 2020 ఏప్రిల్ 20న సహాయ లోకో పైలట్‌గా తనకెరీర్‌ను ప్రారంభించారు. అహర్నిశ శ్రమ, కృషి, వృత్తి పట్ల నిబద్ధతను ప్రద ర్శించి తాజాగా జరిగిన లోకోపైలట్ పదోన్నతుల ప్రక్రియలో 29మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో గుంతకల్లు డివిజన్‌లో తొలి మహిళా లోకోపైలట్(గూడ్స్)గా అమల కుమారి పదోన్నతి పొందారు.

**ప్రమాదాన్ని నివారించిన లోకో పైలట్‌కు అవార్డు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తిలో లోకో పైలట్‌గా పనిచేస్తున్న నరేంద్రకుమార్ మీనా సమయస్ఫూర్తి చాకచక్యంతో వ్యవహరించి రైలు ప్రమాదాన్ని నివారించేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైల్వే ఉద్యోగి వృత్తి పట్ల బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని కోరారు.

# విడుదల

>> మన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలాచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు.

# దోడా జిల్లాలో 1508 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



**దోడా,ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుమారు 1508 మీటర్ల పొడువైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఆ భారీ త్రివర్ణ పతాకంతో .. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోడా జిల్లా డిప్యూటీ కమిషనర్ హర్విందర్ సింగ్ నేతృత్వంలో మెగా తిరంగా ర్యాలీ జరిగింది. జాతీయ జెండాను ప్రదర్శించిన విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు. వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు తమ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. దేశభక్తికి చెందిన గీతాలు పాడారు, నినాదాలు చేశారు. జిల్లాలోని ఇతర పట్టణాల్లో కూడా ర్యాలీ చేపట్టారు

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

>> మరియు అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు - విజయవాడ వెస్ట్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ .అభివృద్ధి సంఘం - నాగేశ్వర నాయుడు కందూరి - రాయచోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ - నాగుల్ మీరా కాసునూరి - విజయవాడ వెస్ట్ - టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - నరసింహులు దామోదర - నరసన్నపేట - టిడిపి ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ - నారాయణ స్వామి - రాప్తాడు - టిడిపి ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు - పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి - కోవూరు - టిడిపి, మాంసం అభివృద్ధి కార్పొరేషన్ - ప్రకాశ్ నాయుడు - సింగనమల . తెలుగు మరియు సంస్కృత అకాడమీ - ఆర్. డి. విల్సన్ - నెల్లూరు సిటీ - బిజెపి, ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - ఆర్. వెంకటరమణప్ప - పెనుకొండ - టిడిపి ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - రామనారాయణ రావు ఎరుబోతు- విజయవాడ సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - రమేష్ మొదలవలస- ఆమదాలవలస, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ - రవి మందలపు- రాజమండ్రి సిటీ - టిడిపి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ - రెడ్డి అనంత కుమారి - కొత్తపేట, ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - శ్రీధర్ బొమ్మన - సుల్లూరుపేట ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ - షేక్ రియాజ్ -జెఎస్పి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - స్వప్న - అనంతపూర్ అర్బన్ - టిడిపి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ - త్రిమూర్తులు గంట - భీమవరం - టిడిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వి. చంద్రశేఖర్ - పీలేరు - టిడిపి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వెంకట రత్నాజీ పొత్నూరు - శృంగవరపుకోటలను నామినేట్ చేసారు.

# రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

>> సిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పని చేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు దోహదపడతాయని కేంద్రం పేర్కొంది. డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగింటిని కొత్తగా ఆమోదించామని వివరించింది. నూతన సెమీ కండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం వెల్లడించింది. నిత్య జీవితంలో వాడే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎల్ఇడి టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీ కండక్టర్ టెక్నాలజీయే కీలకం. జర్మేనియం, సిలికాన్, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీ కండక్టర్లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పని చేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీ కండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నానో టెక్నాలజీ, 5జీ కమ్యూనికేషన్, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది.

**ప్రధానికి సిఎం కృతజ్ఞతలు**

రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కేటాయించిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చిప్ ప్యాకేజింగ్‌తో బ్యాకెండ్ సెమీకండక్టర్ తయారీ సామర్థ్యం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎపిలో పూర్తి ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

**మంత్రి నారా లోకేశ్ హర్షం**

ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌నేతృత్వంలో సెమీకండక్టర్‌తయారీ ఎపికి వస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ‘ఫాస్టాగ్’ ఉంటేనే



## అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలకు అనుమతి!

**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుండి తమ సొంత వాహనాల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు విచ్చేస్తున్న యాత్రికులు “ఫాస్టాగ్”తప్పనిసరిగా ఉంటేనే అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలను అనుమతించనున్నారు. ఈ నూతన నిబంధనలు ఆగస్ట్ 15వతేదీ శుక్రవారం ఉదయం నుండి అమలులోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలకు అలిపిరి టోల్‌గేట్‌వద్దే ఐసిఐసిఐ బ్యాంక్ సహకారంతో ప్రత్యేక ఫాస్టాగ్ జారీకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా యాత్రికులు తమ వాహనాలకు ఫాస్టాగ్ సదుపాయం లేకుంటే ఈ కేంద్రంలో తక్కువ సమయంలోనే ఆ సదుపాయం పొంది ,ఆ తరువాత వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా చూస్తారు. వాహనాల రద్దీని నియంత్రించడం, భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడంకోసం పారదర్శకమైన సేవలు అందించడమే టిటిడి నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీ లు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. వాహనాలకన్నిటికీ దాదాపు ఫాస్టాగ్‌సౌకర్యం కలిగిఉంటారు. తక్కువ సంఖ్యలో వాహనాలకు ఫాస్టాగ్ లేకుండా డిజిటల్ విధానంలో టోల్‌గేట్‌లో ఫీజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇకపై ఆ విధానం కూడా స్వస్తిపలికి తప్పనిసరిగా ప్రతి వాహనం ఫాస్టాగ్ ఉంటేనే తిరుమలకు అనుమతించాలని టిటిడి తాజా ఉత్తర్వులు వెలువడించింది. దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు సొంత వాహనాలేగాక ట్యాక్సీలు కూడా యాత్రికులు వస్తున్నారు. ఇదేగాక 450వరకు ఆర్టీసి బస్సులు అలిపిరి టోల్‌గేట్ దాటుకుని వస్తుంటాయి. అక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం లో 12,13 లేన్ల వర కు వాహ నాలను అను మ తిని స్తు న్నా రు. వాహ నా లను తనిఖీ చేసుకోవడమేగాక వాటికి టోల్‌ఫీజు కూడా చెల్లించడం తప్పనిసరి. దీనివల్ల వాహనాలు కిలోమీటర్ల బారులుతీరుతున్నాయి. టోల్‌గేట్‌లో వాహనాలకు ఫాస్టాగ్ అమలుచేస్తే మరింత త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుందని టిటిడి భద్రత వర్గాలు సూచించాయి. ఎక్కడ నుండైనా తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం తప్పనిసరి చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు ఆగస్ట్ 15నుండి అమల్లోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల ఘాట్‌లో ఎట్టిపరిస్థితు ల్లోనూ అనుమతించడం జరగదని ఛైర్మన్ నాయుడు తెలిపారు. టిటిడి తీసుకున్న మార్పులను భక్తులు కూడా పాటించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలకు వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

> 15నుండి కొత్త నిబంధనలు విధిగా అమలు
> భద్రత, రద్దీ నియంత్రణకోసమే టిటిడి నిర్ణయం

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్ట్‌లకు భూరి విరాళం

### - రూ.1.10కోట్ల రూపాయలు అందజేసిన దాత



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు ,గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ దాత 1.10కోట్ల రూపాయలు విరాళాలిచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన కాప్టన్‌సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ భారీ విరాళాలకు సంబంధించి చెక్కులను అందజేశాడు. మంగళవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటిరూపాయలు, గోసంరక్షణకు 10లక్షలు విరాళాలను అందించాడు.

## టిటిడికి రూ.11లక్షల బ్యాటరీ బగ్గీ వాహనాలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులను రాంభగీచా అతిధిగృహాల వద్దనుండి ఆలయం వరకు, తిరిగి అదే స్థానానికి చేర్చేందుకు వీలుగా ఓ దాత రెండు బ్యాటరీతో నడిచే బగ్గీ వాహనాలు విరాళమిచ్చారు. 11లక్షలు రూపాయలు విలువైన రెండు,ఆరు సీటర్ల బ్యాటరీ వాహనాలను బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్ భక్తుడు అందించాడు. ఈ వాహనాలకు మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు వాహనాల రికార్డులు, తాళాలు అందజేశారు. టిటిడి అధికారులు దాతను అభినందించారు.

# విజయవాడలో 24న జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు!

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగం ప్రైవేటీకరణ ప్రభావాలుపరిష్కారాలు అనే అంశంపై ఈ నెల 24న విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజారోగ్యం ప్రైవేటీకరణ అంశంపై లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాఫికల్ మెడిసిన్, ఐసిఐహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసరు జివిఎస్ మూర్తి, కేన్సర్ల తీవ్రతనివారణ అంశంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రొఫెసరు రఘునాథరావు, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్, ఎఎస్‌విఐఎన్‌ఎస్ హాస్పిటల్ నుంచి డి లీల హాజరవుతారని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఈ రంగం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యాన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారి చేతిలో పెట్టడం, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆందోళనను రేకెత్తిస్తోందన్నారు. గవర్నమెంటు మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో 107, 108 జిఓలను తెచ్చి సగం సీట్లను అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతిలో రిజర్వేషన్లు సగం తగ్గిపోతాయని రమణయ్య, కామేశ్వరరావు తెలిపారు. ఫలితంగా అణగారిన వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వర్గాల విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుందన్నారు. ఏడాదికి రూ.15 వేలు చెల్లించాల్సిన ఫీజు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో రూ.20 లక్షలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజారోగ్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 23న బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించామని, పలు నగరాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెమినార్లు నిర్వహించామన్నారు. 24న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు నగరంలోని డాక్టర్లు, మేథావులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రజారోగ్య వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

### - వైభవంగా ఉత్తరారాధన వేడుకలు - స్వామివారికి వసంతోత్సవం



పూజలందుకున్న రాఘవేంద్రస్వామి, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తుల దృశ్యాలు

**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. జయ హో... రాఘవేంద్ర నమో నమా మీ అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఉత్తరారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగం గా స్వామివారి బృందా వనానికి ఉదయం నుంచే పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, మహా మంగళహారతి తదితర పూజ లు చేశారు. అనంతరం వసంతో త్సవం నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు. పీఠాధిపతి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. లక్షల సంఖ్యలో భక్తుల మధ్య జయహో రాఘు వేంద్ర అంటూ మహా రథోత్స వం నిర్వహించారు. ఈ రథోత్స వంలో పీఠాధిపతి హెలికాప్టర్తఓ పుష్పాలను రథంపై అభిషేకిం చారు. ఉత్స వాల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు శ్రీ మఠం ఆధ్వర్యంలో అన్న దానం, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్. గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనే జర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాస రాజ ఆచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్రపై పోటీలు

### - 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### - న్యాయ,మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**సచివాలయం,ఆగష్టు 12,ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య పోరాటంలోఉర్దూ భాష పాత్ర అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఆగస్టు 15వ తేది 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.ఏపి ఉర్దూ అకాడమి నేతృత్వంలో రా ష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14వ తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనార్టీ సంక్షేమశాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి,అభివృద్ధి చేయడానికి మైనార్టీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యాసరచన,వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా,ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూర్ పేర్కొన్నారు.కుల,మత ప్రాంతీయ భాషా బేధాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించాయన్నారు.ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్రపై వ్యాసరచన,వక్తృత్వపోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి,రెండవ,మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# తిరుపతి స్మార్ట్‌సిటీ అభివృద్ధి బిజెపిదే!

### రూ.100కోట్లు నిధులు విడుదల చేసిన కేంద్రం


### - తిరుపతిలో బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



తిరుపతిలో ఛాయ్‌పే చర్చలో బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి రవాణా,ఆగస్ట్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరుపతిని స్మార్ట్‌సిటీగా వంద కోట్ల రూపాయలు నిదులు విడుదల చేసి అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నగరాలు, పట్టణా లను పూర్తిస్థాయిలో అభివృద్ధికి మోదీ కంకణబద్దుల య్యారని అన్నారు. బిజెపి రాష్ట్రఅధ్యక్షుడుగా నియామకమైన తరు వాత మంగళవారం ఉదయం తిరుపతికి వచ్చారు. సారధ్యంయాత్రలో భాగంగా తొలుత ఛాయ్‌పే కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌తో కలసి ఆయన ద్విచక్రవాహనంపై సాధారణ వ్యక్తిలా హాజరయ్యారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులతో కలసి ఆయన ఛాయ్ తాగుతూ తిరుపతిలో సమస్యలు తెలుసుకున్నారు. తిరుపతిని కేంద్రం,బిజెపి చేసిన అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత సారధ్యం యాత్రపేరుతో ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టానన్నారు. ఛాయ్‌పేలో స్థానికుల నుండి సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్‌సిటీ పథకం అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. తిరుపతిలో సాంస్కృతిక వైబవం గురించి తెలుసుకున్నారు. వాకర్స్‌కు సౌకర్యాలు కల్పించాలని బిజెపి నాయకులు, సీనియర్ సిటిజన్స్ వినతి పత్రాలు అందించారు. చాయ్‌పే చర్చలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్,మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృథ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్,రాటకొండ విశ్వనాథ్, పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ చేసిన కుట్ర



మీడియాతో మాట్లాడుతున్న డాఆర్ఎస్ రత్నాకర్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ, బిజెపి జాతీయస్థాయిలో చేసిన అతిపెద్ద కుట్ర కు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలంటూ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డా ఆర్ఎస్ రత్నాకర్ మాలల జాతికి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు నాటి కాంగ్రెస్ పార్టీ పంజాబ్, హర్యానాలో బీజం వేస్తే నేడు మోడీ దేశం మొత్తం అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలో కేవలం నలుగురుకి మాత్రమే వర్గీకరణ ఫలాలు దేశవ్యాప్తంగా వున్న 1108 కులాలకు మోడీ, అదేవిధంగా నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులలకు చంద్రబాబు, రేవంత్‌రెడి ఎలా పంచుతారని ప్రశ్నించారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర అన్నారు. చంద్రబాబు మాల సామాజికవర్గంపై పగ తీర్చుకుంటుంటే దానిపై జగనన్న ముద్దులతో సరిపెట్టేశాడు తప్ప నేటికి స్పందన కరువైందని ఇలా అన్ని రాజకీయ పార్టీలు టార్గెట్ చేసి మాలలను అణచివేస్తుంటే చెంచాగిరికి అలవాటు పడ్డ మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం మాల జాతి ప్రజలు గమనిస్తూనే వున్నారని హెచ్చరించారు.

# బసవ ఎక్స్‌ప్రెస్‌లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌డిఎస్‌ఒ




బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ సిస్టమ్ చిత్రం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త** వారం రోజుల నుంచి రైల్వే యంత్రాంగానికి విశ్రాంతి లేకుండా చేసిన బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్‌ప్రెషర్ డ్రాప్డ్ సమస్యను రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలను గుర్తించేందుకు లక్నోలోని రీసెర్చ్ డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్ఒ) రంగంలోకి దిగింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్–బాగల్‌కోట్–మైసూరు మధ్య తిరిగే 17307/08 బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యల కారణంగా గత వారం రోజులుగా ఈ నెల 5వ తేదీ నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా మారింది. బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్‌లో లోపంలో బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించారు. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్‌ఎహెబి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి చేరుకోగానే బ్రేక్ ప్రెషర్ డ్రాప్ కావడం రైలు మొరాయించడం/ఆగిపోవడం సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సోమవారం నైరుతి రైల్వే హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 21ఎల్‌హెచ్‌బి బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు,బ్రేక్‌ప్రెషర్,ఎఫ్‌పి,బ్రేకింగ్ డిస్క్‌లను,అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి),ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్(ఫిబా),ఫైర్ డిడక్షన్ యూనిట్(ఎఫ్‌డియు),బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి), ఏఎల్‌పి/టీఎంఆర్ ఎమర్జెన్సీ,ఎయిర్ సప్లై యూనిట్(ఏఎస్‌పి) వంటి కీలక విషయాల పనితీరును ఇప్పటికే గుంతకల్లు రైల్వే డివిజన్ సిబ్బంది శ్రమించిన ఫలితం లేకపోయింది. ప్రస్తుతం హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ను ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్,డైరెక్టరేట్ బృందం,హుబ్లీ సిఅండ్‌డబ్ల్యూ అధికారులు, నిపుణులైన స్కిల్డ్ ఆర్టిజాన్‌లు టెక్నీషియన్స్ సిబ్బంది రైలులో ఏర్పడిన లోపాన్ని గుర్తించేందుకు బోగీల వారిగా శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.

# అమరావతిలో నేడు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపన

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు తొలి దశలో 300 పడకల సామర్థంలో ఆసుపత్రి నిర్మాణం అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థంతో నిర్మించనున్నట్టు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 201419 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

### - హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్



:మాజీ సైనికుల సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేమని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ అన్నారు. మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చాన్నారు. రాష్ట్రప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు.

కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చన్నారు.

## రాష్ట్రంలో మద్యం దుకాణాలకు అనుసంధానంగా పర్మిట్ రూమ్‌లు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మద్యపాన ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ మీనా జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌కు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో వెల్లడించింది.మద్యం దుకాణాలకు అనుసంధానంగా గదులు లేకపోవడంతో మద్యం ప్రియులు రోడ్లపై చేరి అల్లరు చేస్తున్నారు.అనేక సమస్యలు సృష్టిస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు అనుమతినిచ్చింది.

## ఆశా వర్కర్లకు 6 నెలలు ప్రసూతి సెలవులు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి :** ఆశా వర్కర్లకు సంబంధించి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. తాజాగా ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించింది. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ఠ వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించింది. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50 శాతం అంటే రూ.5,000 చెల్లింపు చేపట్టనుంది. గరిష్టంగా మొత్తం 1,50,000 వరకు చెల్లింపు చేపట్టనుంది. రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత ఉద్దేశంగా ప్రభుత్వం నిర్ణయం.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

The VMRDA Visakhapatnam invites RFP Bids on "e" Procurement Platform for following works

| Name of the Project | Tender Notice Nos | Last Date |
| --- | --- | --- |
| Development of the Land Parcel Located in Madhurawada Heights, Visakhapatnam on Area-Share Model through PPP Mode. | 34/2025-26/ CE/SE-I/EE-I/ VMRDA Dt: 08-08-2025 | 09-09-2025 03.00 PM |

For further details please logon to www.apeprocurement.gov.in METROPOLITAN COMMISSIONER, VMRDA


చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# బురద వరద!

వానొచ్చే.. వరదొచ్చే.. కాదు కాదు ఈసారి బురదను కూడా వెంటబెట్టుకొని వచ్చింది. ఏదో ఉత్తరాఖండ్‌లో పెద్దఎత్తున వరద బురదను కూడా తీసుకొచ్చింది. ఎన్నో ప్రాంతాలను ముంచెత్తింది. ఎన్నో జీవితాలను అతలాకుతలం చేసిందని పత్రికల నిండా వార్తలే. ఎన్నో ప్రత్యక్ష కథనాలూ చూశాం. కాగా ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా కుండపోత వర్షాలకు బురద కొట్టుకొని వచ్చిందని కొన్ని ప్రాంతాల వార్తా కథనాలు. ఉత్తరాఖండ్‌లో బురద పొంగిపొర్లటానికి అక్కడ క్లౌడ్‌బరస్ట్ వల్లనే అలా జరిగిందని వాతావరణ శాస్త్రజ్ఞులు ముందే చెప్పారు. అలాగే జరిగింది. కాగా హైదరాబాద్‌లో కూడా ఆది, సోమవారాల్లో కురిసిన భారీ వర్ష తదనంతర పరిస్థితులను చూసి ఇక్కడా క్లౌడ్ బరస్ట్ జరిగిందని నగరవాసులు చర్చించుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికే జంటనగరాల్లో మురికి కాల్వలు పొంగుతాయి. చెరువులన్నీ నిండుతాయి. లోతట్టు ప్రాంతాలూ మునుగుతాయి. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ గురించి పలుసార్లు అనుకుంటాంగానీ హైదరాబాద్ అనగానే చెరువులే కదా? అందుచేత నీరు నిండిపొర్లుతున్నప్పుడు కొద్దిసేపు నీరు రోడ్ల మీద నిల్వ ఉండడం వాన ప్రక్రియే. జంట నగరాల్లో వరదనీరు సాఫీగా వెళ్లే మార్గాలు లేకనే రోడ్ల మీద 3,4 అడుగుల మేరకు నీరుతో నిండిపోతోంది. గొలుసుకట్టు చెరువులునూ నీటి ప్రవాహానికి ఆటంకం వలన కూడా రోడ్ల మీద నీళ్లు ఎక్కువసేపు నిలిచిపోతున్నాయి. దీని కారణంగానే నాలాల్లోకి త్వరత్వరగా నీరు తీసుకోలేకపోవడమే భారీ వర్షాలనంతరం జనజీవనానికి అడ్డంకులు ఏర్పరుస్తోంది. వందేళ్లలో మూసీ ఆక్రమణలు ఇంతింత కాదు. అవి కూడా వరద కాల్వల్లో ఏటా పూడిక తీయలేకపోవడమూ భాగ్యనగరానికి ముప్పే! వరద నీరు ఇంకే ఇంకుడు గుంతలే ప్రతి ఇంటికి శ్రీరామరక్ష. అయినా ఈసారి వచ్చిన వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. వారం పదిహేను రోజులుగా దేశమంతటా ఇదే పరిస్థితి. వరుణుడు విరుచుకుపడ్డాడనే అనుకుంటున్నాం. కానీ ఇప్పటి వానలు కర్షకుడికి హర్షం తెప్పించేవే. నిన్న మొన్నటి వర్షాలకు నగరం చిగురుటాకులా వణికిపోయింది. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అపార్టుమెంట్ల సెల్లార్లన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. నాలాలు నోర్లు తెరుచుకున్నాయి. డ్రెయినేజీల మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. కార్లు, స్కూటర్ల వంటి వాహనాలు వరద నీటిలో మునిగాయి. కొట్టుకుపోయి అల్లంత దూరానికి వెళ్లిపోయాయి. ఇవన్నీ వానొచ్చినప్పుడల్లా ప్రత్యక్షమయ్యే దృశ్యాలు. గోదావరి పొంగినప్పుడు మాత్రమే వరద, బురద దృశ్యాలు తలపిస్తాయి. అప్పుడు కూడా వరద ముందొచ్చి బురద తర్వాత చేరుతుంది. నీరు ఇంకిపోయినప్పుడు మాత్రమే బురదపైకి పేరుకుపోయి కాళ్లకు అడ్డం పడుతుంది. కానీ మొన్న ఉత్తరాఖండ్‌లో ధరాలీ గ్రామం ఉత్తరకాశీలో కురిసిన కుండపోత వానలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో చిక్కుకున్న వారిని స్నైపర్ శునకాలు, డ్రోన్లు వెంటవెంటనే రంగంలోకి దిగి దాదాపు 650 మందిని చావుకు దూరంగా తీసుకొచ్చాయి. ఆగ్రామం సగానికి సగంబురదలో కూరుకుపోయింది. అడుగు తీసి అడుగువేయగల సత్తాలేని పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు చవిచూసిన సందర్భాలన్నీ చేదు అనుభవాలే. ఇవి తర్వాతి తరానికి మార్గదర్శకాలు కావాలి. ఇలాంటి సూచనలు పాటిస్తే ప్రకృతి విలయాల్లో ప్రమాదాలొచ్చినప్పుడు చాకచక్యంగా బయటపడొచ్చు. ధరాలీ గ్రామంలో పలు ప్రాంతాల్లో భారీగా 7,8 అడుగుల మేర బురద, రాళ్లు పేరుకుపోయాయి. వరదొచ్చి వారం రోజులైనా తేరుకోలేదు. ఇవన్నీ ఇలా ఉంటే మరో 3,4రోజులు భారీ వర్షాలను తట్టుకోవాల్సి ఉంటుందని స్థానిక వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సమీప ప్రాంతంలో ఈనెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం తూర్పు ఆగ్నేయదిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. మరోవైపు దక్షిణ ఆంధ్రకోస్తా తీరం వద్ద సగటు సముద్ర మట్టం నుంచి 3 కి.మీలోపు మధ్య భాగాన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈనేపథ్యంలో వాతావరణంలో ఏర్పడిన మార్పులు, మరికొద్ది రోజులు జనజీవనాన్ని భయభ్రాంతులు చేస్తాయి. మరో ఐదురోజులు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణ కేంద్రాలు హెచ్చరిస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులు ఇవన్నీసామాన్య ప్రజానీకానికి అవరోధాలుకల్పించేవే. గతంకన్నా ఇప్పుడు తేడాగా భారీ వర్షసూచనలకు కొనసాగింపుగా అత్యవసరం అయితేనే బయటకు రావాలని మధ్యాహ్నం మూడుగంటల్లోగా ఇళ్లకుచేరుకోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఇదంతా వర్ష తీవ్రతను తెలుపుతున్నాయి. వానలు, వరదలు, సునామీలు, తుఫానులు, వాయుగుండాలు, భూప్రకంపనలు, వంటి అన్నిరకాల ప్రకృతి బీభత్సాలను చవిచూసిన జనానికి కొత్తగా వరద వెంట తెచ్చిన బురదల గురించి తెలుసుకోవాల్సి వచ్చింది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాభావం ఉన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తలందాయి. సాధారణంగా ఈ యేడాది నైరుతి రుతుపవనాలు మాటతప్పి ముందస్తుగానే వచ్చేశాయి. అయినా ఎండలు మండే సమయంలో వర్షాలు, వర్షాలు కురిసే సమయంలో రైతుకుపనిలేకుండాపోయింది. ముఖ్యంగా రాయలసీమలోనూ, ఉత్తరాంధ్ర వర్షాభావం ఉంది. రుతుపవనాల సీజన్‌లో విశాఖపట్నం జిల్లాలో 38.9 శాతమే వర్షం కురిసింది. ఆ ప్రాంత రైతుకు మాత్రమూ సరిపోదు.

కొంత మందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.



ఫ్రాంక్లిన్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# 'బ్రిక్స్'తో బహుళ ధృవ ప్రపంచం సాధ్యమా?

ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూని యన్ మనుగడలో ఉన్నప్పుడు, అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి.



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా ఫస్ట్, మేక్ అమెరికా గ్రేట్ అండ్ గ్లోరియస్ అగైన్ అంటూ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత, అందుకోసం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం ట్రంప్ ఎంచుకున్న మార్గం అనైతికంగా, అనుచితంగా ఉంది. ఇతర దేశాలను వాణిజ్య సుంకాల పేరుతో భయపెట్టి, లాభపడాలనుకోవడం హర్షించదగ్గ పరిణామం కాదు. ఇటీవలి కాలంలో ట్రంప్‌లో కాఠిన్యం పెరిగిపోతున్నది. తన విజయానికి బాటలు వేసిన ఎలాన్ మస్క్‌ను సాగనంపడం, భారత్ వంటి మిత్ర దేశాలను దూరం చేసుకోవడం, పాక్‌కు మద్దతుగా మాట్లాడడం ట్రంప్ దిగజారుడుతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. ఇప్పటికే పలు దేశాలు అమెరికా ధోరణి నచ్చక ఎదురు తిరుగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య నిబంధనలకు వ్యతిరేకంగా భారత్ పై అమెరికా వాణిజ్య పరమైన యుద్ధానికి దిగడం తగని పని. ఈ కారణంగానే బ్రిక్స్‌దేశాలు అమెరికా అహంభావంపై సమరనాదం మోగించడానికి సిద్ధమోతున్న సూచనలు గోచరిస్తున్నాయి. అమెరికా ఆధిపత్యానికి బ్రిక్స్‌దేశాలు చెల్లు చీటీ ఇవ్వనున్నాయా? అనే మాటకు అవుననే సమాధానం వస్తుంది. ట్రంప్ మొండితనం, భారత్ పట్ల అర్థం లేని అసూయ చివరికి ప్రపంచంలో అమెరికా స్థానాన్ని అధఃపాతాళానికి దిగజార్చే విధంగా ఉంది. బ్రిక్స్ దేశాలు అమెరికా వాణిజ్య సుంకాలపై, ట్రంప్ దుందుడుకు ధోరణిపై ద్వంద్వ ప్రమాణాలపై ఐక్యంగా పోరాడే అవకాశాలున్నాయి. త్వరలో భారత ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ సందర్శనకు రానున్నారు. ఇప్పటికే బ్రెజిల్‌తో భారత్ ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకున్నది. అమెరికా డాలర్ ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా నూతన కరెన్సీ రూపొందించుకోవాలని గతంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సూచించారు. అయితే బ్రిక్స్ దేశాల పట్ల ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతూ ప్రతీకార సుంకాలు విధిస్తానని గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రతీకార సుంకాలను విధించడం అర్థరహితం. ట్రంప్ చర్యల వలన భారత్ కొంతవరకు వాణిజ్య పరంగా, ఆర్థిక పరంగా దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. అమెరికా టారిఫ్‌ల వలన భారత్‌లో ఫార్మా, ఆక్వా, ఎలక్ట్రానిక్ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది. భారతదేశం అమెరికాకు సుమారు 90బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేస్తున్నది. అల్యూమినియం, ఆభరణాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు, బాసుమతి బియ్యం, దుస్తులు మొదలైనవి వీటిలో ఉన్నాయి. అమెరికాకు భారత్ సుమారు 8 లక్షల కోట్ల వస్తూత్పత్తులు, సేవలను అందిస్తున్నది. యూరోపియన్ దేశాలతో పాటు యు.కె, పాకిస్థాన్ వంటి దేశాలకు అమెరికా తక్కువ సుంకాలతో వస్తువులను అందిస్తున్నది.



అమెరికా దేశానికి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌పై ట్రంప్ నిర్దాక్షిణ్యంగా సుంకాలు విధించడం అసమంజసం. అయితే ట్రంప్ దుందుడుకుచర్యలతో అమెరికా కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థికవ్యవస్థలో భారత్ కీలక పాత్ర వహిస్తున్నది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముందు అతి తక్కువ శాతం ముడి చమురును రష్యానుండి భారత్ దిగుమతి చేసేది. అయితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రపంచంలో చమురు కొరత ఏర్పడింది. ఆర్థిక మాంద్యం తాండవించింది. ఈ పరిణామాలను గమనించిన భారత్, రష్యా నుండి భారీగా ముడిచమురు దిగుమతి చేసుకుని, శుద్ధిచేసి పశ్చిమ దేశాలకు విక్రయిస్తున్నది. చైనా, టర్కీ దేశాలు కూడా రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకుంటున్నాయి. ఏ దేశంపైన విధించని టారిఫ్‌లనుఅమెరికా భారత్‌పై విధించడం క్షంతవ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ తన ఆర్థిక, వాణిజ్య వ్యూహాలకు పదును పెట్టాలి. చైనా, రష్యాలతో వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవాలి. భారత్, రష్యా, చైనాలు ఏకమైతే బహుళ ధృవ ప్రపంచాన్ని ఆవిష్కరించవచ్చు. గాల్వాన్ సంఘటన జరిగిన సుదీర్ఘ విరామం తర్వాత మోడీ చైనాలో పర్యటించడం షాంఘై కో ఆపరేషన్‌సదస్సు సందర్భంగా జిన్‌పింగ్, మోడీ, పుతిన్‌ల మధ్య వాణిజ్య పరమైన సంభాషణలు జరగబోవడం హర్షదాయకం. రష్యా ఇండియా, చైనాలు కలిసికట్టుగా ఉంటే అమెరికా సారథ్యంలోని ఏక ధృవ ప్రపంచం అంతమై మల్టీ పోలార్ ఆర్డర్‌కు దారితీయవచ్చు. బ్రిక్స్ కూటమి బలపడవచ్చు. వైజ్ఞానిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ సంబంధాలను మెరుగుపరచుకుని, తమ తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోవడానికి, శాంతి సుస్థిరతలకు నెలకొల్పుకోవడానికి, బహుళ ధృవప్రపంచ నిర్మాణానికి బ్రిక్స్‌దేశాలు పనిచేయాలి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ఏర్పడిన బ్రిక్ సౌత్ ఆఫ్రికా రాకతో బ్రిక్స్‌గా మారింది. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ లతో కలిసి ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో 11 దేశాలున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పటికీ, ఇప్పటికీ రష్యా అగ్రదేశంగా కొనసాగుతున్నది. ఆయుధ పరంగాను, సాంకేతిక పరంగాను, ఇతర రంగాలలోను రష్యా శక్తిసంపన్నమైన దేశం. ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు, అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి. •


# వేతన జీవుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం!

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో వేతన జీవుల పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ పెద్దగా మారలేదు. గత ప్రభుత్వ కాలంలోనూ, తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వేతన సవరణ, కరువు భత్యం విషయాల్లో ప్రభుత్వ వైఖరి నిరాశ కలిగిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన వేతన సవరణ పద్ధతి ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక లాభం ఇవ్వలేకపోయింది. వాస్తవానికి, ధరల పెరుగుదలతో పోలిస్తే వేతనాలు పెరగాల్సిన చోట, పెరుగుదల గణనీయంగా తక్కువగా ఉండటంతో ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఈ పరిస్థితి వేతన జీవుల దైనందిన జీవితంలో మరింత ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెంచి, ఉద్యోగులకు అందిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా ఇవ్వాల్సిన కరువు భత్యాన్ని తరచూ వాయిదా వేస్తూ వస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాలు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెరగడం లేదు. వేతనాలు స్థిరంగా ఉండగా, కూరగాయల నుండి ఇంధన ధరల వరకు అన్నీ పెరుగుతుండటంతో, ఆర్థిక కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. సంక్షేమ పథకాల పేరిట నిధుల మళ్లింపు, ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు, కరువు భత్యం వంటి చెల్లింపులను వాయిదా వేస్తూ, ఆ సొమ్మును సంక్షేమ పథకాల పేరిట వేరే



అవసరాలకు వినియోగిస్తున్నాయి. ఆదాయపు పన్నులు, వివిధ వనరుల నుండి వచ్చే రాష్ట్ర ఆదాయం, అలాగే రిజర్వ్ బ్యాంకునుండి అప్పులు తీసుకుని, ఉచిత పథకాల రూపంలో ప్రజలకు సబ్సిడీలు అందించడం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నా, వేతనజీవుల హక్కుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఉద్యోగుల ఆవేదన, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు ద్వంద్వ సమస్యలను ఎదుర్కొంటున్నారు. చెల్లించని కరువు భత్యం, తగిన లాభంఇవ్వని వేతన సవరణ ఇవి రెండూ కలిసి వారి వాస్తవ వేతనాన్ని తగ్గిస్తున్నాయి. పెరుగుతున్నద్రవ్యోల్బణం, గృహరుణాలు, విద్యఖర్చులు, వైద్య వ్యయాలన్నీ కలిపి వేతన జీవుల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నాయి. పరిష్కారంకోసం అవసరమైన చర్యలు చెల్లించని బకాయిలను వెంటనే విడుదల చేయాలి. భవిష్యత్తులో ఈ చెల్లింపులను కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా సమయానికి ఇవ్వాలి. వేతన సవరణలను వాస్తవ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, ఉద్యోగుల కొనుగోలు శక్తినికాపాడేలా రూపకల్పన చేయాలి. ఉద్యోగుల హక్కులను సంక్షేమ పథకాల నిధుల మళ్లింపుకు బలిచేయరాదు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక పరిపాలన సుస్థిరంగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనకు వెన్నెముక. వారిని ఆర్థికంగా బలహీనులను చేస్తూ, సంక్షేమం పేరుతో రాజకీయ ప్రాధాన్యత కలిగిన పథకాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సమాజానికి దీర్ఘకాలంలో నష్టం కలిగిస్తుంది. ఉద్యోగుల హక్కులను గౌరవించి, చెల్లించాల్సిన వేతనాలు, కరువుభత్యం సమయానికి చెల్లించడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత కావాలి. •



## ప్రజావాక్కు

### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులమేధోవికాసానికి దోహదపడేలాఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యావిధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారతవిద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మక పనులు, సమస్యల పరిష్కారంపై ఆధారపడి ఉన్న కార్యకలాపాలు ఉండాలి. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాదం అంచుల్లో దేశ సంస్కృతి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కంపు అన్నిదేశాలకు వెదజల్లుతూ ఉన్నది. అదానీని కాపాడ్డానికి మోడీజీమనల్ని మాయ చేస్తున్నారని ఒక దుష్ప్రచారం జరుగుతూ ఉన్నది. ప్రపంచంలో తెలివైన ప్రజలు అమెరికాలో స్వేచ్ఛ విహంగంలో కొత్త ప్రపంచంలో జీవిస్తూ ఉన్నారు. అన్ని దేశాల ప్రజలను శాసిస్తూఉన్నారు. అందులో అనుమానం ఏమీలేదు. సమానత్వం స్వేచ్ఛ ఒక ఒరలో ఇమిడేవి కావు. సమానత్వం సాధించడానికి స్వేచ్ఛను అడ్డుకోవాలి. అది కొంత వరకు అవసరమే కానీ మితిమీరిన స్వేచ్ఛ ప్రమాదం. ఆప్రమాదం అంచుల్లోసంస్కృతి సంప్రదాయాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### కుంటలను తవ్వించాలి

వర్షాలు పడుతున్నాయి. ఈసంవత్సరం 25శాతం తక్కువ వర్షపాతం ఇప్పటి దాకా నమోదు అయిన నేపథ్యంలో ఇప్పుడు మగ పుగాలో అల్పపీడనం వల్ల వర్షపాతం పెరుగుతుంది అని వార్తలు వస్తున్న నేపథ్యంలో నీటిని ఒడిసి పట్టే చర్యలు చేపట్టాలి. 11వ శతాబ్దంలోనే 75వేల చెరువులు తవ్విన కాకతీయుల వారసత్వాన్ని ఇప్పటికైనా కొనసాగించాలి.

- భారత అవినాష్, జనగామ

### దుర్మార్గపు ఆలోచనలు మానాలి

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మనీర్ అమెరికా నుంచి భారత్ పై అణుబాంబులేసి నాశనంచేస్తామని ప్రగల్భాలు పలకడం ట్రంప్‌ను సంతోష పరచడానికా లేక భారత్‌ను భయ పెట్టడానికా? భారత్‌ను మెరిసే మెర్సిడెస్ గా పొగుడుతూ ఫెరారిలా అమిత వేగంగా పరిగెత్తేకారులా భావిస్తూ పాక్‌ను రాళ్లు రప్పలతో నిండిన చెత్తను మోసే భారీ ట్రక్కుగా పేర్కొంటూ దీనితో ఆ కారుని గుద్దితే తుక్కు తుక్కు అవుతుందని ఓ ఛండాలపు ఉదాహరణతో పోల్చడం ఆయన తన మనోగతాన్ని వెళ్లగక్కాడు. పాక్ ట్రక్కు ఎప్పటికి ఫెరారీ కారు వేగాన్ని అందుకోలేదు. పెహల్గామ్ క్రూర దాడిలా రాంగ్ రూట్‌లో వచ్చి ఫెరారీని ఢీకొట్టాలి. అదే జరిగితే ఆపరేషన్ సిందూర్‌కు పదింతలపైన అనుభవించక తప్పదు. ఈ ప్రేలాపలన్నీ ట్రంప్ అండదండలతో వాగినవని అందరికి తెలుసు. మేం మునిగితే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం అన్న దుర్మార్గపు ఆలోచనను అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఆంగ్ల భాషతో ఉపయోగం

ప్రభుత్వ కార్యాలయాల్లో బ్యాంకుల్లో ఏ చిన్న అప్లికేషన్ పూర్తి చేయాలన్నాకాస్తోకూస్తో ఆంగ్లభాషతో పరిచయం ఉండి తీరాలి. లేకుంటే అప్లికేషన్‌లో ఉన్న వివరాలు అర్థంకాక తికమక పడటం పక్కన ఉన్నవారి సహాయం అర్థించడం జరుగుతుంది. అయితే ఒక్కబ్యాంకులు, ఆఫీసుల్లోనేకాదు ప్రతిచోటా ఆంగ్లభాష ఉపయోగంలో ఉంది. ఈ భాష ప్రపంచమంతా వ్యాపించి ఉంది. అన్ని దేశాల ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడతారు. ఆంగ్ల భాషను కొందరు చులకన చేస్తున్నారు. పరాయి భాష, విదేశీ భాష అని తీసి పారేస్తున్నారు. ఇది చాలా తప్పు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది. ప్రాంతీయ భాషలు ఆయా రాష్ట్రాలకే పరిమితమై ఉంటాయి.

- మిథునం, హైదరాబాద్

### గురుకులాలకు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలకు ప్రభుత్వ సెలవులను తప్పనిసరిగా వర్తింపజేయాలి. టీచర్స్, లెక్చరర్స్ నైట్ స్టడీ, హాలిడే డ్యూటీలు చేయడం వలన నిత్యం గురుకులాలలో సొంత పనులు చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన క్యాజువల్ సెలవులు, ఆప్షనల్ సెలవులు, ఆన్యువల్ సెలవులు తప్పకుండా వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మానవాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామా?

పూసాల సత్యనారాయణ

ఇండియాకు పోతున్నారా ! జాగ్రత్త సుమీ ! అక్కడ హత్యలు ,మానభంగాలు, దోపిడీలు ,రేప్‌లు రెచ్చిపోతున్నాయి అని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక. నాలుగు వేదాలు పుట్టిన భూమిలో రాముడు జన్మించిన పవిత్ర స్థలంలో బుద్ధుడి మూలాలు ఉన్న భారత్ లో ఘోరాలు నేరాలా ! దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో ఇంతకు దిగజారిందా? సుంకాల వజ్రాయుధం ఉన్నదని అందరిమీద ఎగబడతారా! అది ఎప్పుడో ఒకప్పుడు గోడకు కొట్టిన బంతిలా వచ్చి కంపు చేసి మట్టి కరిపిస్తుంది. మా అంతరంగిక వ్యవహారంలో తలదూర్చేరు తస్మాత్ జాగ్రత్త! అని మన దేశ రథసారథి ప్రధాని మోడీ అమెరికాకు తన వాయిస్‌ను దిక్కులు పిక్కటిల్లేలా వినిపించాల్సిందే. ఇంతకు మన దేశం ఎటు వైపుపోతుంది ? ఏమి జరుగుతుంది? ఒక్కసారి దేశ పరిపాలన మైక్రోస్కోప్‌తో చూస్తే ఉన్నది ఉన్నట్లుగా దృశ్య మాలిక వీక్షించవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదు వసంతాలు గడిచినా దేశం అభివృద్ధి చెందుతూనే ఉందా ! ప్రధానమంత్రి మోడీ ప్రధానమంత్రి పదవి చేబట్టి పది సంవత్సరాలు దాటనున్నాయి. హిందూ భావజాలం నుండి వచ్చిన ప్రధాని మోడీ పరిపాలన మతంతో ముడిపడి ఉన్నందున అనేక విమర్శలను ఎదుర్కొంటున్నారు. లోకం చుట్టిన వీరుడుగా సమర్థమంతమైన నాయకుడిగా మహోన్నతమైన బిరుదులతో సన్మానాలు సత్కారాలు అందుకుంటున్నారు. అసలు ప్రధాన మంత్రి అంటే ఇలా ఉండాలి అనేలా ఉన్నారు. అసలు విషయానికి వస్తే స్వంత దేశంలో అనేకమైన బర్నింగ్ సమస్యలు పరిష్కారం చేయకుండా దేశాలు తిరిగి ఉపన్యాసలిస్తే దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెందినట్టేనా! 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' ముందు తనదేశాన్ని చక్కబెట్టుకోవాలి. మానవాభివృద్ధి సూచికలో 193 దేశాలలో భారతదేశం 130 స్థానంలో ఉంది. జిడిపి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 6.5 గత సంవత్సరాల కంటే అధికంగా ఉన్న అభివృద్ధి చెందిన దేశాలకంటే వెనుకబడి ఉందని చెప్పవచ్చు. మన దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉంది. తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ. అభివృద్ధి అంకెలు అందుకోలేదు. పేదరికం చుట్టుముట్టి ఆకలి కేకలతో అసువులు బాస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కోరలు విప్పి బుసలు కొడుతూ కాటేస్తూ ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో శ్వాస తీసుకునే పరిస్థితి లేదు. పరిశోధన కేంద్రాలకు ప్రాముఖ్యత లేదు. కొత్త కొత్త ఆవిష్కరణలు అంతకన్నా లేవు. సాంకేతికంగా మెరుగ్గా ఉన్నా ఇంకా అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉంది. ముక్కోటి దేవతలున్న దేశాల కంటే లక్ష్మీ, సరస్వతి, ఊసే లేని నాస్తిక దేశాలు అభివృద్ధి చెంది ఉన్నాయి. 'అందుకే అన్నారు అన్నీ తెలిసినవాడు అమావాస్య రోజు చస్తే ఏమి తెలియనివాడు ఏకాదశిరోజు చచ్చినట్లు'గా ఉంది మన పవిత్ర దేవుళ్ల దేశం. కెనడా, నార్వే ఆస్ట్రేలియా, బెల్జియం, జపాన్, డెన్మార్క్ దేశాలలో ప్రార్థనా మందిరాలు లేవు. పూజలు, యజ్ఞయాగాదులు కుంభమేళాలు ఉంటే ఒట్టు మానవతావాదం, హేతువాద భావజాలంతోపాటు పరిశోధనలు కొంగ్రొత్త ఆవిష్కరణలు విరాజిల్లుతున్నాయి. స్థూలదేశీయ ఉత్పత్తి, తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ, భవిష్యత్ అభివృద్ధి, ప్రజల జీవనకాలం, విద్యాస్థాయి మానవ వనరుల అభివృద్ధి



విద్యుత్ రవాణా సౌకర్యాలు 'మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి' మోదీ నాయకత్వం వహించే మనదేశం అభివృద్ధి అంకెల అందాలను అందుకోవాలి. మన ప్రజాప్రతినిధులు ఎలా ఉన్నారంటే, 'గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టిన' రీతిలో ఉన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సంక్షేమ పథకాలతో ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి అప్పుల పాలవుతున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు ప్రభుత్వ ఆర్థిక నిపుణులు, ప్రభుత్వ సలహాదారులు, యంత్రాంగం అంతా ఏమిచేస్తున్నట్లు? రాజకీయ నాయకులు అధికారం కొరకు అర్రులు చాచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు సమాధానం చెప్పలేక పాలకులు మొఖం చాటేస్తున్నారు. ఉచిత పథకాలు 'సోమరిని సోకు' చేస్తున్నాయి. దేవాలయాలలో తిష్టవేసిన దేవుళ్ళ వద్ద గుట్టలుగా పడి ఉన్న సంపద గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలకు కేటాయించి వారి మన్ననలను పొందవచ్చు కదా! కాషాయ వస్త్రదారుల ధనమంతా విద్య కొరకు పరిశోధనా సంస్థలకు ఖర్చు పెట్టి స్మార్ట్ విధానాలు కనిపెట్టి చైనాతో పోటీపడి మీసం మేలయవచ్చు కదా ! నిరుద్యోగులకు నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి చైనా మేడ్ వస్తువులను నిషేధించి ఇండియా మేడ్‌నే గర్వంగా ఎందుకు వాడరాదు. ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించి ఆదాయం పెంచే నిపుణత మనకేమి తక్కువ .కార్పొరేట్ దిగ్గజాలకు రుణమాఫీలు ఎందుకు? పన్ను ఎగవేతదారులకు కఠిన శిక్షలు ఎక్కడా ? దేశానికి కీలకమైన వ్యవసాయానికి పెద్దపీటవేస్తే రైతులకు అండగా నిలిస్తే ఆత్మహత్యలుండేనా? ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థికమంత్రి బాధ్యత ఎందుకు వహించడం లేదు? ప్రభుత్వ ముఖ్యసలహాదారులు లోటు బడ్జెట్‌కు సలహాలు ఇవ్వడానికేనా? ఇలా ఉంటే దేశం ఎలా? కూడలిలో అంబేద్కర్ విగ్రహాలవద్ద లెక్చర్ దంచితే దేశం అభివృద్ధి దిశగా పయనించేనా! హేతుబద్ధత, శాస్త్రీయ దృక్పథం లేకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడడం అందని ద్రాక్ష పండ్లే! దేవతలుగా ఆరాధించబడే స్త్రీలు దేవుని దూతలైన పూజారుల, బాబాల, మఠాధిపతుల పాస్టర్ల బిగి కౌగిలిలో కర్పూరంలా కరిగిపోతున్నారే! ఇది ఎవరి తప్పు అంటే మహిళలదే అని చెప్పక తప్పదు. వారి గుడ్డి నమ్మకాలకు పరాకాష్ఠ. ఇంకెప్పుడు మారేది మహిళాలోకం! శాస్త్రీయ దృక్పథం లేని చదువులెందుకు? ప్రశ్నించే తత్వం లేని పనులెందుకు? ప్రభుత్వం మాత్రం ఏమి చేస్తుంది ? సమాజంలో మార్పు రావాలి మన జీవితాలకు మనమే బాధ్యులం. జైలులో జీవచ్ఛములా కాలం గడుపుతున్న బాబాలు పూజారుల అతీత శక్తులు ఏమైనావి? ఏ దేవుడు కూడా కాపాడలేదు. ఈ మాత్రం తెలియని చదువుకున్న మేధావులు ఎందుకు? ప్రతి పౌరుడు తనకు తానే ప్రశ్నించుకునే తత్వం అలవరచుకోవాలి. సమర్థమైన నీతినిజాయితీ గల నాయకుడికి ఓటు వేసి గెలిపించాలి. నోటుకు ఓటు అమ్ముడుపోయే మనుషులు ఆలోచించాలి. గారడి చేసే రాజకీయనాయకుల మాటలకు లొంగిపోయేరు సుమీ! నేటి రాజకీయ నాయకులు అధికార ఆధిపత్యం కొరకు మాట్లాడే భాష కొట్లాడే తీరుచూస్తే వీధిలో కుక్కల అరుపులు గుర్తుకు వస్తాయి. సొంత టీవీ చానల్స్, వార్త సంస్థలు పెట్టుకొని నిబంధనలు పాటించకుండా తన పార్టీ గొప్పదని మిగతా పార్టీల పై అభియోగాలు మోపడం ఆమోదయోగ్యం కాదు. ఉన్నతాధికారులు సమాచార చట్టం ఉల్లంఘించి అడిగిన వారికి సరైన సమాచారం ఇవ్వకుండా నిజాలను దాచడం చట్ట విరుద్ధం కాదా?యువత ఆలోచన విధానం మారాలి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళా సాధికారత ఎక్కడుంది? లింగ వివక్ష చెలరేగుతోంది కులమతాల చిచ్చు రగులుతుంది. నీతి ,నిజాయితీ, ధర్మం, సత్యం అహింస, చెట్టాపట్టాలేసుకొని దిక్కులు తోచక చుక్కల దారి పట్టాయి. పాలకులు ప్రజాసంబంధాల పత్రికల వార్తలు ప్రజల నాడిగా భావించి కుల మతాల కతీతంగా సుపరిపాలన చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య పాలన చిగురులు తొడుగుతుంది. దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెంది సకల జనులు సంపూర్ణ ఆరోగ్య జీవితం గడుపుతారు .ఆ దిశగా అందరం కలిసి అడుగులు వేద్దాం. •

# జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు



## ● తీర్మానంపై లోక్‌సభలో చర్చకు ఆమోదించిన స్పీకర్ ఓం బిర్లా ● ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ ● విచారణ ప్రక్రియ పారదర్శకంగా ఉందన్న 'సుప్రీం'

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు. ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు.

దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు. ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నానని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం 1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

ఈ కమిటీ నివేదిక ఇచ్చేంత వరకు తీర్మానం పెండింగ్‌లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు, అంతర్గత విచారణ నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను గత వారం సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

విచారణ ప్రక్రియ పారదర్శకంగా, రాజ్యాంగ బద్ధంగా ఉందని పేర్కొంది. స్వతంత్ర భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావడం ఇది కేవలం మూడో సారి. ఒకవేళ విచారణ కమిటీ ఆరోపణలు నిజమేనని తేలిస్తే, ఈ తీర్మానం పార్లమెంటు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీతో సభలో హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండొంతుల మంది, సభ మొత్తం సభ్యుల్లో మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత తుది ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపుతారు.



## అల్జీమర్స్ సీక్రెట్స్ ఛేదించేందుకు పిల్లులపై అధ్యయనం!

**ఎడిన్‌బర్గ్, ఆగస్టు 12:** మనుషుల్లో తీవ్రమైన మతిమరుపునకు కారణమయ్యే అల్జీమర్స్ వ్యాధి చికిత్స దిశగా శాస్త్రవేత్తలు ఒక కీలక ముందడుగు వేశారు. ఈవ్యాధి రహస్యాలను ఛేదించేందుకు పెంపుడు పిల్లులు ఒక అద్భుతమైన మార్గాన్ని చూపగలవని తాజా అధ్యయనంలో తేలింది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన శాస్త్రవేత్తలు మంగళవారం ఈ ఆసక్తికర వివరాలను వెల్లడించారు. వయసు పైబడిన పిల్లుల్లో కనిపించే మతిమరుపు (డిమెన్షియా) లక్షణాలకు, మనుషుల్లో అల్జీమర్స్‌కు మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. వృద్ధాప్యంలోకి అడుగుపెట్టిన పిల్లులు తరచుగా అరవడం, గందరగోళానికి గురవడం, నిద్రలేమి వంటి సమస్యలతో బాధపడతాయి. ఇవే లక్షణాలు అల్జీమర్స్ బాధితుల్లో కూడా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో, మరణించిన 25 పిల్లుల మెదళ్లను పరిశీలించగా, మనుషుల్లో అల్జీమర్స్‌కు కారణమయ్యే అమైలాయిడ్ బీటా అనే హానికర ప్రోటీన్ వాటి మెదళ్లలోనూ పేరుకుపోయినట్లు కనుగొన్నారు. శక్తివంతమైన మైక్రోస్కోపీ ద్వారా చేసిన ఈ పరిశీలనలో, నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేసే కీలక ప్రాంతాలైన సినాప్సెస్ వద్ద ఈ ప్రోటీన్ నిల్వలు అధికంగా ఉన్నట్లు తేలింది. అల్జీమర్స్ వ్యాధిలో జ్ఞాపకశక్తి తగ్గడానికి ఈ సినాప్సెస్ దెబ్బతినడమే ప్రధాన కారణం. అంతేకాకుండా, మెదడులోని సహాయక కణాలైన ఆస్ట్రోసైట్లు, మైక్రోగ్లియా ఈ దెబ్బతిన్న సినాప్సెస్‌ను తొలగిస్తున్నట్లు కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ప్రక్రియను సినాప్టిక్ ప్రూనింగ్ అంటారు. ఇది మెదడు అభివృద్ధి దశలో అవసరమైనప్పటికీ, వ్యాధి బారిన పడినప్పుడు మాత్రం నష్టాన్ని కలిగిస్తుంది. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన రాబర్ట్ ఐ. మెక్‌గెచన్ మాట్లాడుతూ, గతంలో అల్జీమర్స్ పరిశోధనల కోసం జన్యుపరంగా మార్పులు చేసిన ఎలుకలపై ఆధారపడేవారు. కానీ వాటికి సహజంగా మతిమరుపు రాదు. పిల్లులు సహజంగానే ఈ సమస్యను ఎదుర్కొంటాయి. అందువల్ల, పిల్లులపై చేసే అధ్యయనాలు మనుషులకూ, పిల్లులకూ ఉపయోగపడే కొత్త చికిత్సల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణతో భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధికి మరింత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధ్యయన వివరాలు యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో ప్రచురితమయ్యాయి.

## చాట్‌జిపిటికి కొమ్ముకాస్తున్న యాపిల్

### యాపిల్ యాప్‌స్టోర్‌పై ఎలాన్ మస్క్ ఫైర్

**సియాటెల్, ఆగస్టు 12:** టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, టెక్ దిగ్గజం యాపిల్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మంగళవారం న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. యాపిల్ తన యాప్ స్టోర్‌లో ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీకి అనైతికంగా కొమ్ముకాస్తోందని, ఇది తమ సొంత ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు. యాపిల్ ప్రవర్తిస్తున్న తీరు వల్ల, ఓపెన్‌ఎఐ తప్ప మరే ఇతర ఎఐ కంపెనీ యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకోవడం అసాధ్యంగా మారింది. దీనిపై ఎక్స్‌ఎఐ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసు కుంటుందని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. యాపిల్ ఈ విషయంలో చిన్నపాటి పక్షపాతం చూపడం లేదు, ఏకంగా వాళ్ల బరువునంతా మోసిందంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్‌ఎఐ రూపొందించిన గ్రాక్, ఓపెన్‌ఎఐకి చెందిన చాట్‌జీపీటీ మధ్య పోటీ తీవ్రమవుతున్న తరుణంలో ఈ ఆరోపణలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# గుజరాత్ 'రిల్' రిఫైనరీ టార్గెట్‌చేస్తాం!

## అమెరికా గడ్డపైనుంచి పాక్ ఆర్మీచీఫ్ వార్నింగ్



**ఫ్లోరిడా, ఆగస్టు 12:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ అమెరికా వత్తాసుతో భారత్‌పై ప్రేలాపనలకు దిగుతున్నారు. మరోసారి తన వాచాలత్వాన్ని బయటపెట్టుకున్న ఆసిమ్‌మునీర్ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్‌సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్‌కు అణు హెచ్చరికలు కూడా చేశారు.

అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు.

అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారా మిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షలమంది మాత్రమేఉన్నారు. రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

# బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తులపై భారత్ బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌తో వాణిజ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ నుంచి దిగుమతి అయ్యే మరిన్ని జనుము సంబంధిత ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఆంక్షల జాబితాను విస్తరించింది. భూ సరిహద్దుల ద్వారా ఈ ఉత్పత్తుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్టీ) ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎఫ్టీ విడుదల చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనుముతో చేసిన వస్త్రాలు, జనపనార దారాలు, తాళ్లు, గోనె సంచులు వంటి ఉత్పత్తులను ఇకపై భూమార్గం ద్వారా దిగుమతి చేసుకోరాదు. కేవలం నవీ ముంబైలోని నవా షేవా ఓడరేవు ద్వారా మాత్రమే వీటికి అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్, అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాల్లోని అన్ని భూ సరిహద్దు కస్టమ్స్ స్టేషన్లు, సమీకృత చెక్ పోస్టుల వద్ద ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వచ్చాయి. అయితే, బంగ్లాదేశ్ నుంచి నేపాల్, భూటాన్‌లకు వెళ్లే ఎగుమతులకు ఈ నిబంధనలు వర్తించవని, కానీ ఆ దేశాల నుంచి తిరిగి భారత్‌లోకి ఈ వస్తువులను పునఃఎగుమతి చేయడానికి వీల్లేదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆంక్షలు విధించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత కొంత కాలంగా ఈ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వం భూమార్గాల ద్వారా భారత్ నుంచి నూలు దిగుమతిని నిషేధించింది. దీనికి ప్రతిగా భారత్ కూడా పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. మే నెలలో బంగ్లాదేశ్ నుంచి రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ఫర్నిచర్‌వంటి సుమారు 770 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 6,600 కోట్లు విలువైన వస్తువుల దిగుమతిని భూమార్గాల ద్వారా నిషేధించింది. జూన్‌లో మరికొన్ని నార ఉత్పత్తులపైనా ఇలాంటి ఆంక్షలనే విధించింది. చైనా తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ రెండో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో బంగ్లాదేశ్ భారత్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేయగా, భారత్ నుంచి సుమారు 14 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమిత్‌షాను పొగిడారని సిపిఎం, చర్చి పెద్దలమధ్య డైలాగ్ వార్!



**తిరువనంతపురం, ఆగస్టు 12:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సిపిఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బిజెపిని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చిడయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి.

గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. తలస్సరీ ఆర్చిడయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సిపిఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఎకెజి సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది. అవకాశవాది అనే పదం గోవిందన్‌కు సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.

# బంగారంపై సుంకాలు విధించం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ



**వాషింగ్టన్, ఆగస్టు 12:** తమ దేశం దిగుమతి చేసుకునే వివిధ దేశాల వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్థాయిలో సుంకాలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిగుమతి చేసుకొనే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయమై సందిగ్ధతనెలకొంది. దీనిపై ట్రంప్ వివరణ ఇస్తూ సుంకాలు విధించబోమని స్పష్టం చేశారు. అమెరికా కస్టమ్స్ విభాగం గత వారం విడుదల చేసిన ప్రకటనలో.. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

ఇదే సమయంలో బంగారంపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేస్తారంటూ ఓ వైట్‌హౌస్ అధికారి వ్యాఖ్యలు చేయడం మార్కెట్ వర్గాల్లో మరింత గందరగోళానికి కారణమైంది. ఈ నేపథ్యంలో పసిడి ధర కూడా రికార్డు స్థాయి గరిష్ఠానికి చేరుకుంది. బంగారంపై సుంకాలు లేవంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టు పెట్టిన వెంటనే ధర ఔన్సుపై 50 డాలర్ల మేర తగ్గింది. మరోవైపు స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకునే బంగారంపై 39 శాతం సుంకం విధించాలని అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయించారు. అయితే, స్విస్ సహా అనేక దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులకు ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందా? అనే విషయంపై స్పష్టం లేదని తెలుస్తోంది.



## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్

### ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణ

### హమాస్ ఉగ్రవాదులనే చంపామన్న ఇజ్రాయెల్ రాయబారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని, ఇప్పటికే వేలాది మంది మరణానికి కారణమైందని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ ఆరోపించారు. వీటిని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. గాజాలోని వేలాది మంది హమాస్ ఉగ్రవాదులనే తాము చంపామని బదులిచ్చారు. గాజాలో నెలకొన్న పరిస్థితులపై స్పందించిన ప్రియాంక 'ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోంది. 60 వేల మందిని హత్య చేసింది. వారిలో 18,430 మంది చిన్నారులే. పిల్లలు సహా అనేక మంది ఆకలితో చనిపోయారు' అని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం మౌనంగా ఉండటాన్ని ఖండించిన ఆమె ఇలా ఉండటం కూడా నేరమేనంటూ భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ స్పందించారు. మీ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి. 25వేల మంది హమాస్ ఉగ్రవాదులను ఇజ్రాయెల్ చంపింది. సామాన్యుల వెనుక దాక్కొని హమాస్‌హేయమైన వ్యూహాలకు పాల్పడుతుండటం వల్ల ప్రాణనష్టం మరింత పెరుగుతోంది అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ 20 లక్షల టన్నుల ఆహార పదార్థాలను గాజాలోకి పంపించిందని, హమాస్ మాత్రం వారిని నిర్బంధిస్తోందని ఆరోపించారు. ఇదే అక్కడ ఆకలికి కారణమవుతోందన్నారు. గాజాలో మారణహోమం లేదని, గడిచిన 50 ఏళ్లలో అక్కడి జనాభా 450 శాతం పెరిగిందన్నారు.

## పాక్ ఆర్మీచీఫ్ ఆసీం మునీర్ లాడెన్ వంటివాడు

### పెంటగాన్ మాజీ అధికారి మండిపాటు

**వాషింగ్టన్, ఆగస్టు 12:** అమెరికా పర్యటనలో ఉండగానే పాక్ సైన్యాధిపతి ఆసీం మునీర్ అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ బెదిరింపులపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసీం మునీర్‌కు.. అల్‌ఖైదా మాజీ చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు పెద్ద తేడా లేదని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా గడ్డపై ఉండి పాక్ ఆర్మీచీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సందర్భంగా ఆసీం మునీర్ ప్రవర్తన ఒసామా బిన్‌లాడెన్‌లా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ట్రంప్ పరిపాలనాధికారులు వెంటనే ఖండించి.. దేశం నుంచి బహిష్కరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పాక్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామని బెదరిస్తున్న పాక్.. చట్టబద్ధమైన దేశంగా ఉండే హక్కును కోల్పోయిందన్నారు.

ఇటీవల భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై కూడా రూబెన్ మాట్లాడారు. భారత ప్రధాని మోడీ దేశ హక్కులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యూఢిల్లీని లక్ష్యంగా చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత పరిపాలనా విధానం మారిన తర్వాత భారత్-యుఎస్ సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఒక వ్యాపారవేత్త అని.. చెడు శాంతి ఒప్పందం యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తుందనే విషయం ఆయనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

## సంక్షిప్తంగా..

### ఆగి ఉన్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం

**కాలిస్పెల్ (యుఎస్), ఆగస్టు 12 :** అమెరికాలో మరోసారి విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మోంటానా విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న ఓ చిన్న విమానం.. ఆగి ఉన్న మరో విమానాన్ని ఢీకొట్టింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు. నలుగురు ప్రయాణికులతో వెళ్తున్న సింగిల్ ఇంజిన్ విమానం కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నదని కాలిస్పెల్ పోలీసు చీఫ్ జోర్డాన్ వెనెజియో, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. సోకాటా టిబిఎం 700 టర్బోప్రాప్ విమానం అప్పటికే ఆగి ఉన్న ప్రయాణికులు లేని విమానాన్ని ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న పైలట్, ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. అయితే ఇద్దరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని, వారికి ఎయిర్‌పోర్టులోనే చికిత్స అందించామని వెల్లడించారు.

### ఉగ్రవాద సంస్థగా బిష్ణోయ్ గ్యాంగ్‌ను ప్రకటించాలి



**టొరంటో, ఆగస్టు 12:** కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కెనడాలో బిష్ణోయ్‌గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు.

### మజీద్‌బ్రిగేడ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

**క్వెట్టా, ఆగస్టు 12:** పాకిస్థాన్ నుంచి స్వేచ్ఛను కోరుతూ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర బలూచిస్థాన్ లక్ష్యంగా పాక్ ఆర్మీపై తీవ్ర దాడులకు కూడా తెగబడుతోంది. మరోవైపు బిఎల్ఎకు అమెరికా షాక్ ఇచ్చింది. బిఎల్ఎను, దానికి చెందిన మజీద్ బ్రిగేడ్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. బిఎల్ఎకు గతంలోనే ఇచ్చిన స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ క్లాసిఫికేషన్‌లో మజీద్ బ్రిగేడ్‌ను కూడా చేర్చింది. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ 2019 నుంచి జరిగిన ఎన్నో దాడులకు బిఎల్ఎ బాధ్యత వహించిందని చెప్పారు. వీటిలో మజీద్ బ్రిగేడ్ చేసిన దాడులు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. బిఎల్ఎను 2019లో స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గా అమెరికా గుర్తించింది. మరోవైపు 2024లో కరాచీ ఎయిర్ పోర్టు, గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడులు, 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం వంటివి తామే చేసినట్టు బిఎల్ఎ ప్రకటించుకుంది.

### బీహార్ ఓటరు జాబితాపై ఆగని నిరసనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడి వంటి విపక్ష పార్టీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం కూడా విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఆందోళనల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓట్ల చోరీ అంశంలో ఇచ్చిన ప్రజెంటేషన్‌లో బీహార్‌కు చెందిన మింతాదేవి గురించి ప్రస్తావించారు. మింతాదేవి పేరుతో ఉన్న ఓటర్ల ఐడిలో ఆమె వయసు 124 అని ముద్రించినట్లు రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే ఇది ఎక్కువని ఆయన తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## నులిపురుగులకు మాత్రలు వేసుకోవాలి, రక్త హీనతకుదూరం కావాలి:కలెక్టర్ నాగరాణి

**భీమవరం ఆగస్టు 12. ప్రభాతవార్త** :పిల్లలు, విద్యార్థులు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకొని రక్తహీనతకు దూరం కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నఅమిరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని వీటివల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. నులిపురుగుల



నియంత్రణ చాలా కీలకమైన అంశం అని ఆమె అన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, డీఈవో ఇ.నారాయణ, ఆర్.బి.ఎస్.కే స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.అనురాధ, ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు ఎంవివిఎన్ రాజేష్, జిల్లా ఎపిడెమియోలజిస్ట్ డాక్టర్ జి.సుభాష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.అరుణ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా జండా సందడి






**ప్రభాతవార్త ఏలూరు :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ , ఏలూరు జిల్లా అధికారి జి.సత్యనారాయణ ఆద్వర్యంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయము నుండి బయలుదేరి జిల్లా కోర్టు సెంటర్ , ఫైర్ స్టేషన్ సెంటర్ , జిల్లా పరిషత్ కార్యాలయము మీదుగా తిరిగి గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. భారత మాత కి జై , జై భారత్ , జై జై భారత్ ప్రతి ఇంటిపై భారత జాతీయ జండా ఎగురవేయాలి అనే నినాదాలతో ర్యాలీ సాగింది. ఈ కార్యక్రములో భాగంగా జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయము వద్ద ముగ్గుల పోటీలు మరియు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యాలయములో గృహ నిర్మాణ సంస్థ, సిబ్బంది కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కాలేజీ లో ఘనంగా అచీవర్స్ డే

భీమవరం ఆగష్టు 12 ప్రభాతవార్త : ఆదిత్య డిగ్రీ కళాశాలల అచివర్స్ డే భీమవరం పట్టణం లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో గత విద్య సంవత్సరంలో 1204 విద్యార్థులు వివిధ సంస్థల లో ఉద్యోగాలు సాధించారు ఈ సందర్భంగా త్యాగరాజ భవనము లో అచీవర్స్ డే ఘనం గా జరిగింది. కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎం ఎల్ ఎ పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను వారి తల్లి తండ్రులను అభినందించారు.ఉత్తమ సాంకేతికతతో విద్యను అందిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషరెడ్డి సెక్రటరీ సుగుణారెడ్డి గార్లను అభినందించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు కేంద్ర మంత్రిభూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎం ఎల్ ఏ రామాంజనేయులు, ఆదిత్య విద్యాసంస్థలు చైర్మన్



శేషారెడ్డి, సెక్రటరీ సుగుణరెడ్డి ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో డైరక్టర్ ఎం శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కమలాకర్ ప్రిన్సిపాల్ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ మావుళు ృ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తు వాడకం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది

పెనుమంట్ర–ప్రభాతవార్త :విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ వస్తు వాడకం ద్వారా దేశం ఆర్థికంగా బలోపేతమవుతుందని స్వదేశీ జాగరణ మంచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో–కన్వీనర్ సత్తి షణ్ముఖ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మార్టేరులో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నేషన్ ఫస్ట్ – స్వదేశీ మస్ట్, జై స్వదేశీ జై జై స్వదేశీ, బాయ్కాట్ విదేశీ – సపోర్ట్ స్వదేశి వంటి నినాదాలు విదేశీ వస్తు బహిష్కరణ అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికా భారతదేశం పైన విధిస్తున్న సుస్తాలను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరు కూడా స్వదేశీ భావన కలిగి ఉండాలని అప్పుడే దేశం ఆర్థికగా ఎదగగలుగుతుందని, స్వదేశీ వస్తు వాడకమే నిజమైన దేశభక్తి యని పూజనీయ దత్తో పంత్ టెంగ్డే



జీ అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి విభాగ్ గ్రామ వికాస్ సహ సంయోజక్ చింతాకుల గోపాలకృష్ణ, ద్వారంపూడి వెంకటరెడ్డి, గుడిమెట్ల రామ కనకా రెడ్డి, కర్రి బ్రహ్మానందరెడ్డి, నేలపాటి నరసింహులు, దొంతంశెట్టి శ్రీనివాస్ మరియు దినకర్ జూనియర్ కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవితకు వెలుగు.. బ్రతుకుకు మలుపు.. ఇచ్చేది... తెచ్చేది పుస్తకమే
## గ్రంథాలయాలకు రంగనాథన్ చేసిన కృషి ఎనలేనిది



**ప్రభాతవార్త నరసాపురం :** గ్రంథాలయ వ్యవస్థ కు ఎనలేని సేవలు అందించిన పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ చిరస్మరణీయులని ఆయన చూపిన మార్గం గ్రంథాలయాలకు పాటకులకు దిశా నిర్దేశం చేశాయని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గన్నా బత్తుల సత్యవతి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన రంగనాథన్ 134వ జయంతి సభలో పలువురు గ్రంథాలయ అధికారులను సత్కరించారు. జి కోటయ్య వై సుధాకర్ రెడ్డి కే రామేశ్వరరావు లైబ్రేరియన్ కే కుమారీలను ఈ సందర్భంగా సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ ఏ వెలుగైనా కొంత సేపే ఉంటుందని పుస్తకం ఇచ్చే వెలుగు మాత్రం జీవితాంతం వెన్నంటి ఉ ంటుందన్నారు. అసిస్టెంట్ గవర్నర్ సత్యవతి మాట్లాడుతూ గ్రంథాలయాలే జనజీవన స్రవంతిలో గొప్ప ప్రగతి దాయకమైన మూలాలన్నారు. రాజేంద్రప్రసాద్ డాక్టర్ అమ్మాజీ ఎం సుధీర్ మోహన్ రోటరీ కోశాధికారి సమత సూర్యం బాబు తదితరులు మాట్లాడారు. సెల్ఫోన్ దూరం పెట్టి పుస్తకాన్ని అక్కున చేర్చుకున్నప్పుడే విద్యార్థి లోకం మరింత వెలుగును చూస్తుందని వక్తలు అన్నారు. పలువురు



పాఠకులు ఈ సందర్భంగా కె జె ఎల్ ఎస్ కుమారి సూర్యం బాబు దంపతులను సత్కరించారు. తొలిత జ్యోతి వెలిగించి రంగనాథన్ కు ఘన నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ఆయన గ్రంథాలయాలకు అందించిన సేవను వక్తలు గుర్తు చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నేత హరినాథ్

చాట్రాయి, ఆగస్టు 12, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం నానాటికి ఖూనీ అవుతోందని దాన్ని కాపాడేందుకు స్వాతంత్ర్యాన్ని కాపాడండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి భారత రాజ్యాంగాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 15వ తేదీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ వాడవాడలా ప్రచారం చేస్తూ జాతీయ జెండా ఎగరవేయాలని కేంద్ర కమిటీ పిలుపు ఇచ్చిందిఅని సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ అన్నారు. ఈ నినాదాన్ని విజయవంతం చేయాలని చాట్రాయి మండలం జనార్ధన వరం గ్రామం లో జరిగిన కార్యకర్తలసమావేశంలో ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో ఓట్ల దొంగలు ఎక్కువయ్యారని దొడ్డిదారిన అధికారంలోకి రావటానికి ఎన్నికల కమిషన్ ను తమ జేబు సంస్థగా మార్చుకొని మోడీ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారని హరినాథ్ విమర్శించారు. అత్యున్నత న్యాయస్థానం తొలగించిన ఓట్ల లిస్టు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ కు ఆదేశించినా ఎన్నికల కమిషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రకటించటం నియంతృత్వమేనన్నారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నించిన రాహుల్ గాంధీని డిక్లరేషన్ ఇవ్వాలని కోరటం అప్రజా స్వామికం అని హరినాథ్ విమర్శించారు. పార్లమెంటులో దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అక్రమంగా ఓట్లు తొలగించటన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కొవ్వలి

నరసాపురం ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంగళవారం సాయంత్రం మంగళగిరి సీఎం క్యాంపు ఆఫీస్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజు రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ ప్రభుత్వ సలహా దారులు షరీఫ్ పాల్గొన్నారు.అనంతరం నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు . తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయాలని సుపరిపాలన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాల్లో గడప గడపకు తీసుకెళ్లాలని నాయుడుకి సీఎం సూచించారు. అన్ని విధాల వెనుకబడిన నరసాపురాన్ని ఆదుకోవాలని కొవ్వలి కోరారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి వినతి పత్రం అందించిన కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు. చిత్రంలో ఎంఏ షరీఫ్ ఉన్నారు

## కలెక్టర్ ను కలిసిన నూజివీడు సబ్ కలెక్టర్

ఏలూరు, ఆగష్టు, 11 ప్రభాత వార్త : నూజివీడు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బొల్లిపల్లి వినూత్న సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నూజివీడు డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నిలిపేలా పనిచేయాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి ని, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ను వినూత్న పూలమొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం
## - తణుకులో ఆరిమిల్లి ఆధ్వర్యంలో రైతు సంబరాలు
## - 200 పైగా ట్రాక్టర్లతో రైతులు భారీ ప్రదర్శన



**తణుకు, ఆగస్టు 12 ( ప్రభాత వార్త) :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. రైతు సంబరాల్లో భాగంగా దాదాపు 200 పైగా ట్రాక్టర్లు ర్యాలీగా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతా పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ మంగళవారం తణుకులో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ స్వయంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం, ఎస్ఎస్సీ బోస్ రోడ్డు, వేల్పూరు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, ఆపిల్ ఆసుపత్రి, రాష్ట్రపతిరోడ్డు, వెంకటేశ్వర థియేటర్ సెంటర్ మీదుగా నరేంద్ర సెంటర్‌కు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా చంద్రబాబునాయుడు రైతులకు ఇచ్చిన సుఖీభవ పథకంలో తణుకు నియోజకవర్గంలోని 16,500 మంది రైతులకు రూ. 11.50 కోట్లు వారి ఖాతాల్లో రూ. 7 వేలు చొప్పు జమ చేసినట్లు గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయిన రూ. 1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. గత అయిదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఒక క్రమ పద్ధతిలో రైతులకు ఇబ్బందులకు రానీయకుండా నీటి సంఘాలను నియమించుకున్నట్లు తెలిపారు. కాలువల్లో, డ్రైనేజీల్లో పేరుకుపోయిన తూడు తొలగించిచడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సార్వా, దాళ్వాలో రైతులకు ఇబ్బందులు రాకుండా వారికి ఇష్టమైన చోట ధాన్యం విక్రయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. 24 నుంచి 48 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రైతులకు గోకులం షెడ్లు



నిర్మించామన్నారు. రైతులకు కావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు వారి కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. రైతులకు చెల్లించాల్సి బీమాను సైతం చెల్లించకుండా గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. గోనె సంచులు అడిగిన రైతులను సైతం పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న కారుమూరి వెంకటనాగేశ్వరరావు అవహేళన చేశారని గుర్తు చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించలేదని అడిగిన రైతులను సైతం ఎర్రిపప్ప అంటూ దుర్భాషలాడినట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన అవసరం
### - నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

చాట్రాయి, ఆగస్టు 12, ప్రభాతవార్త మాదక ద్రవ్యాలు, ఫోక్సో చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ అన్నారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో, నూజివీడు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో వికాస్ కాలేజీ లో అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పలు కీలకమైన అంశాలపై అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాల వినియోగం మానసిక, శారీరక నష్టాలు మరియు చట్టపరమైన పరిణామాలని చెప్పారు. అంతేకాకుండా అతి వేగముగా వాహనాల నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ డ్రైవింగ్ పై చట్టపరమైన నిషేధం పోక్సో చట్టం పరిధిలో చిన్నారుల రక్షణకు చట్టాలు,సైబర్ నేరాలు సోషల్ మీడియా, ఫోన్ స్కామ్స్, ఫిషింగ్ మెసేజెస్ నుంచి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు.బాల్య వివాహాలు పై నిషేధం ఉ ందని ఈ విషయాన్ని అందరూ తెలుసుకోవాలని ఆయన వివరించారు.విద్యార్థుల్లో న్యాయ అవగాహన, సామాజిక బాధ్యత



పట్ల చైతన్యం పెరిగేలా సూచనలు సలహాలు ఇచ్చారు.పోలీస్ అధికారులు విద్యార్థులకు భద్రతా పరంగా మీరే ముందు జాగ్రత్త వహించాలి. సమస్యలు ఎదురైతే వెంటనే 112 లేదా శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించండి అని సూచించారు.ఈ కార్యక్రమంలో చాట్రా ఎస్ఐ రామకృష్ణ,వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

నూజివీడు, ఆగస్టు12 ప్రభాతవార్త: ముసునూరు మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం తిరంగా ర్యాలీ గోపవరం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు కల్లేపల్లి కృష్ణవేణి , దేవరాయ సంతోషం ,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కల్లేపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## నాయకర్‌ను కలసిన ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్‌ను మంగళ వారం నూతనంగా ఎన్నికైన నరసాపురం నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ కార్యవర్గం జనసేన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినంధించారు. జర్నలిస్ట్ విలువలు కాపాడుతూ, ప్రజలకు విలువైన సమాచారాన్ని అందించాలని, ప్రభుత్వ%శీ% అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కె.రంగా నరసాపురం ప్రాంతంలో జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా నాయకర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాలు, ప్రెస్‌క్లబ్ అభివృద్ధి అంశాలను చర్చించారు. ప్రభుత్వం మంజూరు చేసిన అక్రిడేషన్ కార్డులు ఉండి, ఇళ్లస్థలాలు లేని విలేకరులకు స్థలాలు ఇచ్చే అంశంపై అధికారులతో మాట్లాడి, ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో జర్నలిస్ట్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి వివి కుమార్, సంఘనేతలు, సీనియర్ జర్నలిస్ట్‌లు మద్దాల



మురళి, అంజూరి చిన్నారావు, చెరుకూరి రాజేష్, సందీప్, సిద్ధాని విజయ్, గంట ఆనంద్ రాజ్, పండు, రాజు, నాని,ప్రభాకర్, కేతినేడి రమేష్ , బాబీ,రాంబాబు, తాతాజీ,బాలకృష్ణ, కొండ తదితరులు పాల్గొన్నారు.

## నేడే బార్ అసోసియేషన్ ఎన్నికలు

నరసాపురం, ఆగస్టు 12 ప్రభాత వార్త :నరసాపురం బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు బుధవారం నాడు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లిమిల్లి జోసెఫ్ తెలిపారు. ఇప్పటికే 10పదవులకు ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఆయన వెల్లడించారు... బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తో పాటు నాలుగు కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.. ప్రధాన కార్యదర్శి పదవికి విన్నా సూర్యప్రకాశ్ రావు, రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, కార్యవర్గ సభ్యుల పదవులకు కొప్పర్తి వెంకట కృష్ణమూర్తి, పులపర్తి హర్షవర్ధన్, గోరింకల వినోద్ కుమార్, కొల్లాటి ఆదినారాయణ, కంభాల స్వర్ణ పోటీ పడుతున్నారని జోసెఫ్ తెలిపారు. ఎన్నికలు ఈ నెల 13వ తేదీన నరసాపురం కోర్టు ప్రాంగణంలోని లైబ్రరీ హాల్ లో జరుగుతాయన్నారు.. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నిక జరుగుతుందని ఆ తర్వాత ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని జోసెఫ్ తెలిపారు.

## 'నమస్తే' పథకంపై అవగాహన

నరసాపురం ప్రభాతవార్త : వీధులలో చెత్తా, చేదారాలను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి మెరుగైన జీవన విధానం కల్పించడమే నమస్తే పథకం ముఖ్య లక్ష్యమని రిసోర్స్ ఆర్గనైజర్ టి.పావని అన్నారు. మంగళవారం నరసాపురం పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ ఎం.అంజయ్య అధ్యక్షతన నమస్తే పథకంపై సచివాలయం శానిటేషన్ సెక్రటరీలకు, శానిటరీ ఇనస్పెక్టర్ లకు అవగాహ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసాపురం పురపాలక సంఘ పరిధిలో చెత్త, చేదారాలను సేకరిస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పిపిఇ కిట్లు, సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించేలా శిక్షణ అందించడం ద్వారా జీవనోపాధిని మెరుగుపరుస్తామని అన్నారు. చెత్తను సేకరించే వారిని శానిటరీ సెక్రటరీలు గుర్తించాలన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## తప్పిపోయిన బాలురు,బాలికను తల్లితండ్రులకు అప్పగించిన పోలీసులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామానికి చెందిన నంగ ఆంజయ్య దంపతుల కుమార్తె శ్రీవల్లి 14 , కుమారుడు సాయి రాఘవ 12 లు ఇద్దరినీ వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ మంగళవారం మీడియాకు తెలిపారు. 2023 ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ లో 369/2023 కింద వీరు మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు అయింది జిల్లా ఎస్పీ ఈ కేసును ప్రాధాన్యతగా తీసుకొని తడికలపూడి ఎస్ ఐ చెన్నారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా హైదరాబాదు నగరంలోని రాజేంద్రనగర్ పరిధి బోస్కో నగర్ కిస్మత్ పూర్ ప్రాంతాలలో ఉన్న దాకా హై స్కూల్ వద్ద ఈ ఇద్దరూ మిస్సింగ్ పిల్లలను గుర్తించారు. అనంతరం వారిని సురక్షితంగా ఏలూరుకు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఆపరేషన్ లో భాగమైన పోలీస్ బృందాన్ని ఎస్పీ శివకిశోర్ అభినందించారు. ప్రజలు తమ పిల్లలపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించి అనుమానస్పద పరిస్థితులు గమనించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ శివ కిషోర్ విజ్ఞప్తి చేశారు

## 18న జీ కే చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలో ఈనెల 18వ తేదీ సోమవారం సాయంత్రం గం.3-30ల నుండి శ్రీ మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో జరగనున్న కార్యక్రమంలో జీ కే చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు గణిత ఆనంద ప్రసాద్ మంగళవారం మీడియాకు తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులుగా గణిత ఆనంద ప్రసాద్, కార్యదర్శిగా చావా రమేష్ బాబు, సభ్యులుగా తెలంగారపు ఆనంద్ కుమార్, ఈదుపల్లి కనకలక్ష్మీ లతో కూడిన కార్యవర్గం పరిచయం, ట్రస్ట్ స్థాపిత లక్ష్యాలను ఈ సందర్భంగా వివరించనున్నామని తెలిపారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు లోగోను పట్టణ ప్రముఖులు చామర్తి శ్రీరాములు, బ్యానర్ ను మల్లాది సీతారామారావు(ఎమ్ ఎస్ ఆర్) ఆవిష్కరిస్తారని గణిత ఆనంద్ ప్రసాద్ తెలిపారు. కరుణతో సేవే లక్ష్యంగా ఏర్పడనున్న జీ కే చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భావ సంకల్పానికి తోడై నిలిచిన కుటుంబ సభ్యులు, మిత్రులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులకు ఆనంద్ ప్రసాద్ ధన్యవాదాలు తెలుపుతూ, ఆహ్వానం పలికారు.

## ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు బిజెపి ధన్యవాదాలు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ను జంగారెడ్డిగూడెం పట్టణ బిజెపి నాయకులు మంగళవారం చింతలపూడి లోని ఆయన కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపి, చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు తాటికొండ సుధాకర్ మాట్లాడుతూ ఎన్డీఏ పొత్తులో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని కో- ఆపరేటివ్ సొసైటీ త్రిసభ్య కమిటీ లో బిజెపికి స్థానం కల్పించడం, బిజెపి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కొంచాడా దుర్గా వరప్రసాద్ కు నియామక పత్రం ఎమ్మెల్యే ద్వారా రావటం,కూటమి బలోపేతానికి బిజెపిని కూడా కలుపుకొని వెళ్లడం హర్షించదగ్గ విషయం అన్నారు. అందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ ను స్వయంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలిపామన్నారు. అలాగే దేవాలయాల కమిటీలలో కూడా బిజెపికి స్థానం కల్పించాలని ఎమ్మెల్యే ను కోరామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు తిప్పాభట్ల వెంకట రామకృష్ణ తదితరులున్నారు.

## నేడు లింగపాలెం మండలంలో రైతు సంబర సభ

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నేతృత్వంలో, చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం హెడ్ క్వార్టర్స్ ఎన్టీఆర్ విగ్రహం నుండి ధర్మాజీగూడెం వరకు అన్నదాత సుఖీభవ రైతులకు జమ సందర్భంగా రైతన్నల కృతజ్ఞతతో భారీగా ట్రాక్టర్ల తో ర్యాలీ జరగనుందని, శాసనసభ్యుల వారి కార్యాలయం వారు మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం...

### ప్రమాద బీమా సొమ్ము 5 లక్షలు అందజేసిన మంత్రి రామానాయుడు.



ప్రభాతవార్త పాలకొల్లు: కార్యకర్తల సంక్షేమం, క్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుంచర్లపాటి సోమరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ 5 లక్షల ప్రమాద బీమా సొమ్మును మృతుని కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కింద రెండేళ్లకు వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తిని తీసుకు రాలేకపోయినా అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశంలో ఏ పార్టీ సభ్యత్వానికి ప్రమాద బీమా సౌకర్యం లేదని, టిడిపి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకువచ్చారంటూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోడూరు మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో బంగారు పతకాలు సాధించిన హీల్ బాల బాలికలు.



ఆగిరిపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన ఏలూరులోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఈ నెల 10వ తేదీన జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో మండలంలోని తోటపల్లి హీల్ స్కూలుకు చెందిన బాల బాలికలు అన్ని విభాగాల్లో ప్రతిభ కనపరచి బంగారు పతకాలు సాధించారని హీల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి వై. లతాచౌదరి తెలిపారు. సంప్రదాయ యోగాసనాలలో కార్తీక్ మరియు కవితలు బంగారు పతకాలు సాధించగా, ఫార్వర్డ్ బెండ్ విభాగంలో గీతాంజలి మరియు కార్తీకులు బంగారు పతకాలు సాధించారనీ, జూనియర్ లెగ్ బ్యాలెన్స్ విభాగంలో కవిత బంగారు పతకం సాధించగా జూనియర్ ఫార్వర్డ్ యోగ విభాగంలో శ్రీసాహితీ మరియు సాయి ప్రసన్నలు బంగారు పతకం సాధించారన్నారు. అలాగే సబ్ జూనియర్ ట్రెడిషనల్ యోగవిభాగంలో శ్రావణి బంగారు పతకం సాధించగా సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో జయంతి మరియు అభీలు బంగారు పతకాలు సాధించారనీ, సబ్ జూనియర్ బ్యాక్వర్డ్ బెండ్ విభాగంలో ప్రియాంక మరియు సురేంద్రబాబులు బంగారు పతకాలు సాధించగా, సబ్ జూనియర్ ట్విస్టింగ్ బాడీ విభాగంలో లాస్య బంగారు పథకం సాధించిందన్నారు. సబ్ జూనియర్ రిథమిక్ యోగ విభాగంలో కాత్యాయిని మరియు ప్రియాంకలు బంగారు పతకం సాధించగా, జూనియర్ ట్రెడిషనల్ యోగ విభాగంలో మోక్షజ్ఞ రజిత పతకం సాధించిందని సబ్ జూనియర్ ఫార్వర్డ్ బెండ్ విభాగంలో కాత్యాయని రజిత పథకం సాధించింది అని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హీల్ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మిక్కిలినేని హరీష్, యోగ కోచ్ గోపి తదితరులు పతకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నూజివీడు, ఆగస్టు12 ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల పరిధిలో గల 1సంవత్సరం నుండి19 సంత్సరాల వయసుగల వారికి ఆల్ బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయుట జరిగినది మొత్తం 4140 మంది పిల్లలకు గాను 4082 మందికి పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. షకీనా ఇవాన్జిలిన్. ఎం. పి. హెచ్ ఎస్.మురళీ మోహన్ పీ.హెచ్.ఎన్ కుమారి , ఏ.ఎన్.ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వై ఎన్ కళాశాల ఇంగ్లీష్ క్లబ్ క్విజ్ బహుమతుల ప్రధానం



**నరసాపురం ప్రభాతవార్త :** స్థానిక శ్రీ వైఎన్ కళాశాల ఇంగ్లీష్ క్లబ్, ఆంగ్ల విభాగం మరియు టేలర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం సింథసిస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇంగ్లీష్ క్లబ్ సమన్వయ కర్త మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ ఎం.సారంగపాణి మాట్లాడుతూ 'ఈ పోటీలు పట్టణ స్థాయిలో వివిధ కళాశాలల మధ్య నిర్వహిస్తూ, గత మూడు రోజులుగా 5 రౌండ్లుగా జరుగుచున్నవని, చివరకు ఆరు టీములను సెలెక్ట్ చేసి వారి మధ్య ఈరోజు చివరిగా క్విజ్ ను నిర్వహించామని, సూర్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో 'ఎ' టీమ్ విజేతగాను, 'సి'టీమ్ రెండవ స్థానాన్ని పొందినదని, విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించి, వారి మధ్య మరియు కళాశాలల మధ్య సుహృదభావాన్ని పెంపొందేలా చేయడమే ఈ క్లబ్ యొక్క లక్ష్యమని ' అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ్ సతీష్ మాట్లాడుతూ, ' వై ఎన్ కళాశాల విద్యార్థులు మొదటి రెండు స్థానాలను గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని, పోటీ తత్వాన్ని విజ్ఞానాన్ని పెంపొందించేలా క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంగ్లీషు క్లబ్ కోఆర్డినేటర్ సారంగపాణిని అభినందిస్తూ, విజేతలైన విద్యార్థులకు 'ఎ' టీమ్ సభ్యులు బి. శ్యామ్, టి. దుర్గా మహేష్, పి. ఎం. వి. బాలాజీ, జి. ప్రియాంక, ఎం. నవ్యశ్రీ లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీ రామకృష్ణ, మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ ప్రొఫెసర్ రంగినీడి పార్థసారథి, హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినిమిల్లి శ్రీనివాస్, ఎంసీఏ హెడ్ పిట్టా శ్యాంబాబు, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ చింతా సోమేశ్వరి, డెల్ స్లీ, రెహానా బేగం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



పెనుమంట్ర-ప్రభాతవార్త : ఆచంట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయానికి కీర్తిస్తూ బిజెపి కార్యకర్తలు ఆచంట కచేరి సెంటర్ నుండి వల్లూరు వరకు మూడు రంగుల జెండా చేతబూని "భారత్ మాతా కీ జై" నినాదాలతో తిరంగా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు నేదునూరి శ్రీనుబాబు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమగ్రత లతో భారత జాతి సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాజీ మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు మాట్లాడుతూ దేశవాసులందరిలో జాతీయ భావన కలిగించేలా మూడు రంగుల జాతీయ జెండా తో దేశ వ్యాప్తంగా ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించాలని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ పనసపండు, హరి శివరామకృష్ణ, కాసుల సత్య సాయి, కోనా సత్య ప్రసాద్, అందే బసవ గణపతి, ముత్యాల వెంకట్రాయుడు, నేలపూడి ఏసు రత్నం, వేంద్ర సిద్దయ్య, దిర్సిపో శ్యాంబాబు, కడలి రాజు, రామిశెట్టి రామచంద్రరావు, ఏడిద రమేష్,బోడపాటి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా సిలార్ సాహెబ్ ను సత్కరించిన వై ఎన్ కళాశాల కార్యదర్శి అందే రామ సతీష్ ప్రిన్సిపాల్ తదితరులు.
ప్రభాతవార్త నరసాపురం

## ముత్యాలమ్మ అమ్మవారి జాతర

అత్తిలి -ఆగస్టు 12( ప్రభాతవార్త) అత్తిలి శివారు రామన్నపేట లో గల ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా గరగనృత్యాలు, డప్పుల వాయిద్యాలతో అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. స్థానిక నాయకులు దాసరి నాగరాజు, కోరిపల్లి హరి తదితరులు ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.

## "పొలం పిలుస్తోంది" కార్యక్రమం



జీలుగుమిల్లి, ఆగస్టు-12, ప్రభాతవార్త: మండలంలో దర్భగూడెం, స్వర్ణవారిగూడెం లో గ్రామాలలో పొలం పిలుస్తోంది వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కే గంగాధరం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ- క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ ఎకరాకు రూ. 810/-, కట్టాలని, ఈనెల 15 తారీకు చివరి తేది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం గొలుసు దుకాణం పై దాడి, మహిళా అరెస్టు



జీలుగుమిల్లి, ఆగస్టు-12, ప్రభాతవార్త: మండలంలో పి .రాజవరంలో మద్యం గొలుసు దుకాణం విక్రయాలుపై సామాజిక మాధ్యమాలలో వచ్చిన కథనాలు మేరకు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ అధికారులు మంగళవారం స్పందించి దాడులు చేపట్టారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న ఒక మహిళను అరెస్టు చేసి, ఆమె నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మద్యం విక్రయాలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్ర జే.ఏ.సీ ఇచ్చిన పిలుపుమేరకు, స్థానిక సి ఎస్ టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అధ్యాపకులు వారి సమస్యల పరిష్కారం కోసం భోజన విరామ సమయం లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిసి జిటిఏ జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడారు. అధ్యాపకుల బదిలీలను తక్షణమే చేపట్టాలని, తదితర పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రభుత్వ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూజివీడు ఏరియా ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి



నూజివీడు,ఆగస్టు12 ప్రభాతవార్త: పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్, పెండింగ్ లో ఉన్న జీతాలు, పిఎఫ్ లు వెంటనే విడుదల చేయాలనీ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మంగళవారం నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూజివీడు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం స్పందించి కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్ లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా చెల్లించాలని ,సంవత్సరానికి 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు వై పద్మ, రమాదేవి, మణి, సత్యవతి, రషీద,సుందరి, సుమలత ,అజయ్, సిమోను, నాగేశ్వరమ్మా తదితరులు పాల్గొన్నారు.

## గుంట పల్లవ పాలెం రామాలయంలో రక్షాబంధన్ కార్యక్రమం



మొగల్తూరు ఆగస్టు 1 2(ప్రభాతవార్త) మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి గుంట పల్లవ పాలెం రామాలయం నందు, మరియు కాళీపట్నం వెస్ట్ గ్రామంలో మంగళవారం నమస్తే సమరసత సేవా ఫౌండేషన్ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఖండ ఆధ్వర్యంలో, రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తమ్మ వెంకటరమణమూర్తి, ఖండ సమయోజకులు , కోడి సత్యనారాయణ, పరియోజన ప్రము ఖ్ బలధారి నాగశ్రీ , వాటాల విజయభాస్కర్ రావు, మండల సహకన్వీనర్ జిల్లా వీర్ల వెంకయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ శిలా విగ్రహ ప్రతిష్ట



మొగల్తూరు ఆగస్టు 12 (ప్రభాతవార్త) ముత్యాలపల్లి మోడీ గ్రామంలో నూతనంగా నిర్మించిన. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్ట మరియు సుధామయ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహావిష్కరణ, శిలా మూషిక వాయు ప్రతిష్ట, స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం శ్రావణ బహుళ చవితి అనగా13-8-2025 బుధవారం14-8-2025 గురువారం వరకు, మోడీ గ్రామ వాస్తవ్యులు, దాసరి బ్రహ్మ విష్ణు మహేశ్వర రావు, శ్రీమతి లక్ష్మీ కనకదుర్గ భవాని దంపతుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు జరుగును, మంగళవారం ఈ కార్యక్రమానికి పలు గ్రామాలను భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోపాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని, మోడీ గ్రామస్తులు మరియు స్థానికులు కోరుకుంటున్నారు.

## పెనుగొండ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

### ముఖ్యఅతిథిగాకేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ :



పెనుగొండ ఆగస్టు 12 ప్రభాతవార్త: పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రాంగణంలో జరిగిన పెనుగొండ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ..రాష్ట్రంలో మరోసారి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని భావించి చంద్రబాబు నాయుడు అవసరం ఉందని భావించిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రూ. కోట్లు మేర ప్రజాధనం దోచుకున్నారని విమర్శించారు. కూటమి నాయకుల ను చంపడం కాదు కుటమి నాయకులను వైసీపీ ప్రభుత్వం వారి వెంట్రుక కూడా పీకలేరని వర్మ అన్నారు. దేశంలోనే అచ్యుతమైన రాజధానిగా అమరావతి తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కావలసిన నిధులు రాజధాని అమరావతి నుండే సమకూర్చడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, డబల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని వర్మ అన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ...అధికార దాహంతో గత అయిదేళ్ల కాలంలో అన్ని వర్గాలకు అణగదొక్కిన జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలపై దాడులు చేయించారని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలకు పదవులు కట్టబెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లకే చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో పూర్తి చేయని సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ప్రణాళిక బద్ధంగా ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం పెనుగొండ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా బడేటి వీరబ్రహ్మం (బ్రహ్మాజీ), వైస్ చైర్మన్ గా శీలం బాబి భాస్కర్ తోపాటు పాటు కమిటీ సభ్యులు సోమవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి శ్రీనివాస్ (చంటి),మాజీ మంత్రి పీతల సుజాత, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయితంపూడి శ్రీదేవి, మాజీ డిసిసి చైర్మన్ మిత్రులు కరాటం రాంబాబు, మాజీ శాసనమండలి సభ్యులురామ్మోహన్రావు, జిల్లా టిడిపి అధ్యక్షులుమంతెన రామరాజు, నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, వేద వాస్య శాస్త్రి, శ్యామల సోనీ, నానాజీ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో భాజపా ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




జీలుగుమిల్లి, ఆగస్టు-12, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా తిరంగా ర్యాలీ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ ఉగ్రమూకలు పెహల్గామ్ లో భారతీయులపై దాడి చేసిన సంఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. ఆ దాడికి ప్రతిదాడిగా మోదీ నాయకత్వంలో ఆపరేషన్స్ సింధూర్ నిర్వహించి పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పామని పేర్కొన్నారు. భారతదేశమంతా ఐక్యతతో ఉందని సాటి చెప్పేందుకే హర్ ఘర్ తిరంగ్ యాత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ప్రసాద్, రేపాక గోపాలరావు, కోరుకొండ సూరిబాబు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, భీమిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బుగ్గల శివరాం, నల్లమోతుల లక్ష్మయ్య, ఊడా శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, కళాశాల అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం మంత్రి రామానాయుడు



పోడూరు, ఆగస్టు 12,ప్రభాత వార్త :కార్యకర్తల సంక్షేమమే టిడిపి ప్రాణం అని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుంచర్లపాటి సోమరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5 లక్షల ప్రమాద బీమా సొమ్ము మృతుని కుటుంబానికి మంగళవారం ఆయన అందజేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కింద రెండేళ్లకు కేవలం రూ. 100 చెల్లిస్తే రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, ఇది దేశంలో ఏ రాజకీయ పార్టీ అందించని అరుదైన సౌకర్యమని పేర్కొన్నారు. జీవితం తిరిగి ఇవ్వలేము కానీ, కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడంలో ఈ పథకం ఉపయోగపడుతుంది" అన్నారు. ఈ బీమా పథకాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోడూరు మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కూటమి నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలలో నులిపురుగుల మందు పంపిణి

చాట్రాయి,ఆగస్టు12, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నులి పురుగుల మందు బిళ్ళలను మంగళవారం పంపిణీ చేశారు. మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులకు అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారి, వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు అందజేసి మందులు ఎలా వాడాలో తెలియ చెప్పడం జరిగిందని చెప్పారు. చాట్రాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో నులి పురుగుల మందులు బిళ్ళ లను పంపిణీ చేయగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవారెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా బూరుగు గూడెం పాఠశాలలో మందులు పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పిల్లలకు అందజేసి వాడకం గురించి వివరించగా మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తేళ్లూరి శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అందరు చూడాల్సి న సినిమా 'యూనివర్సిటీ పేపర్ లీక్': త్రివిక్రమ్

**ఒకే హీరోయిన్** రెండు వెర్షన్‌లా చూడాల్సివస్తే అది అనుపమ పరమేశ్వరం అనేలా చేసుకుంది అమ్మడు.అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది. టిల్లు స్క్వేర్‌లో లిప్ లాక్, స్కిన్ షో.. ఐతేసి ల్లఅయ్యాక అనుపమపూర్తిగామారి పోయింది. ఆమెగ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు.. నా ఫ్యాన్స్‌కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేనుకూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దాఅని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది. 'వార్ 2లో' వాడకం.. లిప్ సింక్ తో న్యూస్ట్రాటజీ! ఐతే డెసిషన్ తీసుకున్నాకూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదని అంటుంది అనుపమ. సినిమాలోనే కాదు ప్రమోషన్స్‌లో కూడా అలాంటిడ్రస్సులువేసు కోవడం కంఫర్ట్ అనిపించలేదు.ఐతేదాని ఒక ఛాలెంజ్‌లా తీసుకునిచేశాఅన్నది అనుపమ .ఆరోల్‌చేస్తే ఏమనుకుంటారా అన్న డౌట్ ఉంది. సినిమాలో ఆ రోల్ చాలా స్ట్రాంగ్ అని భావించే చేశానని అన్నది అనుపమ. అనుపమ పరమేశ్వరన్ విమర్శలకు రెడీ టిల్లు స్క్వేర్ రిలీజ్ అయ్యాక హీరోకి ఈక్వల్‌గా ఉందని అన్నారు. అందుకే అలాంటి



## టిల్లుస్క్వేర్‌లో 100శాతం కాన్ఫిడెంట్‌గా చేయలేదు

పాత్రలు వదుకోదల్చుకో లేదని అన్నది అనుపమ. ఐతే సినిమా చేయడానికి ఫిక్స్ అయినప్పుడే విమర్శలకు తాను రెడీ అయ్యానని చెప్పుకొచ్చింది అమ్మడు. మొత్తానికి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ పై తనకున్న ఒపీనియన్‌ని బయట పెట్టింది.

**ఆగస్టు** 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్.. స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22 న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ: ఆర్ నారాయణ మూర్తి అది ఆయన తాలూకు శైలి. అది ప్రత్యేకం. ఈ సినిమాకి వచ్చినప్పుడు కూడా నేను ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఎలా వుంది అని చెప్పాలి అంటే కార్డు పడిన వెంటనే రెండున్నర గంటలపాటు సినిమా చూడాలా అనిభయపడ్డాను. ఎందుకంటే కరోనా తరువాత అందరూ కూడా ఏ సినిమా అయిన ఇరవై నిమిషాలు ముప్పై నిమిషాలు చూడలేకపోవడం అనే ఒక ఆసహనంలో వుంది ప్రపంచం. అలాంటి సినిమా రెండు గంటలు చూస్తే అలా పరిగెత్తుకెళిపోయింది. పేపర్ లీక్ లు యూనివర్సిటీలు లేదంటే కాలేజీ రోజులు నుంచి విద్యాబోధన ఇంగ్లీషులో జరగాలా? తెలుగులో జరగాలా? విద్యార్థులు ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్స్ కోసం వెయిట్ చేయడం, అక్కడ కూడా లంచాలు ఇచ్చిన వాళ్ళకే ఉద్యోగాలు వస్తుంటే మిగతా వాళ్ల తాలూకు స్టూడెంట్స్ నిస్పృహాఇందులో ఏది కూడా మనల్ని ఇమిడేట్ గా ఉత్తేజ పరిచే అంశాలు కాదు. ఆలోచింప అంశాలు లేకపోతే నిరాశపరిచే అంశాలు అయినప్పటికీ కూడా సినిమాని బలంగా పట్టుగా నడిపించారు. నేను అనుకోవడం నారాయణ మూర్తి సిన్సియారిటీ అనుకుంటున్నా. కేవలం మీ సిన్సియారిటీ మూలంగానే దాన్ని మేము దాన్ని మాట అనలేకపోతున్నాము. నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చే నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత మీకున్న సిన్సియారిటీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. అలాంటి వాటి కోసమే నేను ఇపుడు వచ్చి మీ పక్కన



నుంచున్నాను. కేవలం మీ నిబద్ధత నచ్చే దానికి గౌరవం ఇచ్చే. ఇంతలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు నేను చాలా సార్లు రాజీ పడ్డాను. . ఏర్ సినిమా గురించి మాట్లాడమని అవకాశం కల్పించినందుకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. ఈ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ అవుతోంది. దీన్ని థియేటర్స్ లో చూడండి. ఇలాంటి సినిమాలు ఎందుకు బతకాలి అంటే ఆర్ నారాయణ మూర్తి మరిన్ని సినిమాలు తీయాలి. . నేను కూడా రెండు గంటలపాటు ఎందుకు గౌరవించి చూసి ఇక్కడకొచ్చి మాట్లాడుతున్నాను అంటే దానికోసమే. ఈ సినిమా ఆడాలి. నెక్స్ట్ సినిమా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి ఇంకా మంచి ప్రీడక్షన్ వాల్యూస్ తో తీయడానికి అవకాశం కలిగేలా ఈ సినిమా మీకివ్వాలి అని అలాంటి సక్సెస్ వస్తుందని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. నేను కూడా ఇంజనీరింగ్ లో ప్రవేట్ కాలేజ్ లో ర్యాంక్ వచ్చింది. మేము నలుగురు పిల్లలం. మా నాన్న చదివించలేను అన్నారు. ఆయన తేలికగా చెప్పారో లేక నేను తేలికగా తీసుకున్నానో పట్టించుకోకుండా నేను బియాస్సీ చదివేశాను. కానీ ఇప్పుడు చూస్తుంటే అప్పుడున్నంత తేలికగా సమాజం లేదు మనుషులు కూడా అంత తేలికగా సుఖంగా లేరు ఎందుకంత బరువుగా వున్నారు. అంటే మనం పిల్లలమీద అంతా ఒత్తిడిపెట్టేస్తున్నాం. ఈ సినిమాలో పెట్టారు అన్నం తినే టైమ్ లో పుస్తకం చదివితే బెటర్ కదా అని మదర్ చెప్పడం ముద్ద నేను కలిపి పెడతాను నువ్వు చదువుకో అంటుంది. అంతా ఒత్తిడి పిల్లల మీద ఎందుకు పెట్టేస్తున్నారు? పిల్లల భవిష్యత్ గురించి పెద్ద వాళ్ళ వర్తమానాన్ని ఎందుకు తాకట్టు పెట్టేస్తున్నారు? ఆ పాయింట్ నాకు బాగా నచ్చింది ఈ సినిమాలో. అందరూ ఈ సినిమా తప్పకుండా చూడండి అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: నేను అడిగిన వెంటనే ఒప్పుకొని ఇక్కడకు వచ్చి నేను తీసిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా చూసిన ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ గారి కి ధన్యవాదములు. సినిమా నచ్చింది అని చెప్పారు సంతోషం. విద్యను ప్రవేటు మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం. ఆగస్టు 22 న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాము అని అన్నారు.నటీనటులు ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్ , నూతన తారాగణం.పాటలు : గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్, ఎడిటింగ్ : మాలిక్ కెమెరా: బాబూరావు దాస్,కథస్క్రీన్ ప్లే , మాటలు , సంగీతం : దర్శకత్వం: నిర్మాత: ఆర్. నారాయణ మూర్తి.

## మెలోడీ ట్యూన్‌తో ఆకట్టుకుంటున్న ..చిత్తూరు పిల్ల సాంగ్..!



**లావణ్య త్రిపాఠి** కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించినట్టుగా ఆ మధ్య విడుదలైన టీజర్‌ను చూస్తే అందరికీ అర్థమై ఉంటుంది.

ఇక తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు...చిత్తూరు పిల్ల..అంటూ సాగే ఈ పాటను చిత్ర యూనిట్ తాజాగా రిలీజ్ చేసింది.

ఈ పాటను వనమాలి రచించగా.. నూతన మోహన్, కృష్ణ తేజస్వీ, రితేజ్ జి రావు సంయుక్తంగా ఆలపించారు. మిక్కీ జే మేయర్ అందించిన బాణీ సుతిమెత్తగా అందరినీ గుండెల్ని తాకేలా ఉంది. ఇక బృందా మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ లిరికల్ వీడియో ఎంతో చూడముచ్చటగా మారింది. పెళ్లి సంబరాల్లో ఈ పాటను ప్లే చేసేలా మేకర్లు తెరకెక్కించారు.షూటింగ్ పూర్తి చేసుకున్న ..సతీ లీలావతి.. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

## 'రావు బహదూర్' మెజస్టిక్ ఫస్ట్‌లుక్



**జీఎమ్‌బి** ఎంటర్‌టైన్‌మెంట్ ప్రజెంట్స్, సత్య దేవ్, వెంకటేష్ మహా ఎ+ఎస్ మూవీస్ శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్ మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ రిలీజ్, ఇండిపెండెన్స్ డే కి "నాట్ ఈవెన్ ఎ టీజర్ల రిలీజ్‌సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జీఎమ్‌బి ఎంటర్‌టైన్‌మెంట్, దిన్న కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్యచిత్రాలతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్ వెంకటేష్ మహా తాజా చిత్రం 'రావు బహదూర్'ను గర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. వర్సటైల్ యాక్టర్ సత్య దేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఇవి తెలుగు సినిమాలోని అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలు. ఎ+ఎస్ మూవీస్ ఇంతకుముందు పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మేజర్‌లో జీఎమ్‌బి ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పనిచేశాయి, శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ విమర్శకుల ప్రశంసలు పొందిన క కి మద్దతు ఇచ్చాయి.

రావు బహదూర్ కథ నచ్చి మహేష్ బాబు, నమ్రత ప్రొడక్షన్‌లోకి వచ్చారు.మంచి కంటెంట్ ఉన్న కథలకు వీరి మద్దతు ఎప్పుడూ వుంటుంది. సక్సెస్ ఫుల్ బ్యానర్స్ కలిసి రావడంతో ఈ సినిమా ను భారీబడ్జెట్‌తో, అద్భుతమైన ప్రొడక్షన్ విలువలతో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు.రావు బహదూర్ ఓ సైకలాజికల్ డ్రామా. ఓ రాజవంశం నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహా. గొప్ప విజువల్స్, భావోద్వేగాలు, చరిత్రాసంస్కృతి కలిపిన ప్రపంచాన్ని చూపించబోతున్నారు. తెలుగు కథ గ్లోబల్ ఆడియెన్స్ కోసం రెడీ అవుతోంది.ఈరోజు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను అరిస్టోక్రాటిక్ డ్రెస్‌లో, చుట్టూ నెమలి పింఛాలు, తీగలు, చిన్నచిన్న బొమ్మల మధ్య కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది.

ఆగస్టు 15న థియేటర్స్‌లో "నాట్ ఈవెన్ ఎ టీజర్.. అనే స్పెషల్ వీడియో రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆగస్టు 18న డిజిటల్‌లో వస్తుంది.దర్శకుడు వెంకటేష్ మహా మాట్లాడుతూ.. ఇది ప్రపంచానికి వినిపించాల్సిన తెలుగు కథ.సత్యదేవ్ మాట్లాడుతూ, ఒక యాక్టర్‌గా, రావు బహదూర్ లాంటి సినిమా దొరకడం అరుదు. ప్రతి ఉదయం ఐదు గంటల మేకప్.నేను కేవలం నటించలేదు, నిజంగానే రావు బహదూర్‌గా బతికాను. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం ఈ సినిమా పని చేస్తున్నారు. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ, స్మరణ్ సాయి సంగీతం, రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు.

పవర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్, విజనరీ డైరెక్టర్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తున్న హీరో ఇవన్నీ కలిపి రావు బహదూర్ మోస్ట్ అవైటెడ్ ఇండియన్ సినిమాలలో ఒకటిగా నిలిస్తోంది.ఈ చిత్రాన్ని 2026 వేసవిలో తెలుగు, మల్టీపుల్ లాంగ్వేజెస్ సబ్‌టైటిల్స్‌తో గ్లోబల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

తారాగణం: సత్య దేవ్

సాంకేతిక సిబ్బంది:

రచన, దర్శకత్వం, ఎడిటర్: వెంకటేష్ మహా

ప్రజెంట్స్: మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ జీఎమ్‌బి ఎంటర్‌టైన్‌మెంట్

నిర్మాతలు: చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి శరత్ చంద్ర

ప్రొడక్షన్ బ్యానర్స్: ఎ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ఎగ్జిక్యూటివ్ నిర్మాత: దినేష్ యాదవ్ బి

డీవోపీ: కార్తీక్ పర్మార్

సంగీతం: స్మరణ్ సాయి

ప్రొడక్షన్ డిజైనర్: రోహన్ సింగ్

పిఆర్ఓ: వంశీశేఖర్,

పబ్లిసిటీ డిజైన్స్: ఎల్లో టూత్స్.



## కుటుంబం కోసమే దీపిక స్పీడ్ తగ్గిస్తుందా..

దీపికా పదుకొణే సినిమాల స్పీడ్ తగ్గించిందా కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది దీపికా పదుకొణే సినిమాల స్పీడ్ తగ్గించిందా? కొత్త కమిట్ మెంట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఏడాది కానీ ఎనిమిది నెలల కాలగా దీపిక స్తబ్దుగా ఉంది. ఇటీవలే సొంత నిర్మాణ సంస్థలో అమెరికన్ కామెడీ డ్రామా ది ఇన్ టెన్ ని రీమేక్ చేస్తున్న ట్లు ప్రకటించింది. ఇదే సినిమాలో దీపిక కూడా నటిస్తుందని ప్రచారం జరిగింది. లెజెండరీ నటుడు అమి తాబచ్చన్ భాగమవ్వడంతో ఆయనతో దీపిక కూడా తెరను పంచుకుంటుందని అభి మానులు ఆశించారు. దీపిక కూడా సానుకూలంగానే స్పందించింది. కానీ అమ్మడిప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పు కున్నట్లు వార్తలొస్తున్నాయి.కానీ సొంత నిర్మాణ సంస్థలో సినిమాకు కూడా మ్యాకప్ వేసుకోవడానికి సిద్దంగా లేకపోవడం సర్వత్రా చర్చకు దారి తీస్తోంది. దీంతో దీపిక కుటుంబం కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందా? అన్న అంశం తెరపైకి వస్తోంది.

## 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదల

**సందీప్ పిక్చర్ ప్యాలెస్** సుందరకాండ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ర్యాప్ ట్రైలర్ హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ' ఆగస్టు 27న విడుదలకు సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ సుందరకాండ ర్యాప్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ హిలేరియస్ ఫన్ లవ్ రైడ్ ని ప్రామిస్ చేసింది.ఓ మిడిల్ ఏజ్ బ్యాచిలర్ తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఉండాల్సిన అయిదు క్వాలిటీస్ కోసం సెర్చ్ చేయడం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ జర్నీ లో అతని కాలేజి డేస్ లవ్ స్టోరీ, ప్రజెంట్ లవ్ స్టోరీ.. ఇలా రెండు ప్రేమకథలతో హిలేరియస్ గా సాగుతుంది . ట్రైలర్‌లో ఈ రెండు



టైమ్‌లైన్‌ల మధ్య లవ్ టగ్ఆఫ్‌వార్‌ని ఫన్, మనసుని హత్తుకునే ఎమోషన్‌తో అద్భుతంగా చూపించారు. ర్యాప్ స్టైల్లో కట్ చేసిన ఈ ట్రైలర్ ఫ్రెష్‌గా, సినిమా లైట్‌హార్టెడ్ వైబ్‌ని ప్రజెంట్ చేసింది. నారా రోహిత్ కామెడీ టైమింగ్ అదిరిపోయింది. ఆయనకి తోడు నరేష్, సత్య, వీటీవీ గణేష్,అభినవ్‌గోమటంస్క్రీన్ మీద ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగాపండించారు. డైరెక్టర్ వెంకటేశ్ రాసిన సీన్‌లు క్రిస్ప్‌గా, సిట్యుయేషనల్ కామెడీ, ఎమోషనల్ బీట్స్‌కి స్మార్ట్ బ్యాలెన్స్ చేశాయి. పదీప్ ఎం. వర్మ సినిమాటోగ్రఫీ కలర్ ఫుల్‌గా వుంది, లియాన్ జేమ్స్ మ్యూజిక్‌లో రాప్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి స్పెషల్ ఫీల్ ఇచ్చింది. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్వాలిటీలో వున్నాయి. రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్‌గా, సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.ఇంకో రెండు వారాల్లో రానున్న సినిమాపై మంచి అంచనాలు పెంచింది. తారాగణం: నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్,వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మీ, సునైనా, రఘు బాబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకటేష్ :నిమ్మలపూడి,నిర్మాతలు: సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి,బ్యానర్:సందీప్‌పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) డిఓపి:ప్రదీప్‌ఎంవర్మ, సంగీతం: లియోన్ జేమ్స్,ఎడిటర్: రోహన్ చిల్లాలేఆర్ట్ డైరెక్టర్: రాజేష్ పెంటకోటసాహిత్యం: శ్రీహర్ష,

## ఇలాంటి ఆదర్శమైన చిత్రాలు మరెన్నో రావాలి



*సముద్ర,* శివిక, కుసుమ, సుప్రి య, నవీన్ మట్టా, రోహిల్, ఆదిల్, రూపేష్, కీలక పాత్ర ధారు లుగా తెరకెక్కుతున్న చిత్రం అన్నపూర్ణ తల్లి బువమ్మ. గోరి బ్రదర్స్ మీడియా, బ్లాక్ అండ్ వైట్ మూవీ మార్క్ వతాకాలపై సిరాజ్ ఖాదరన్ గోరి నిర్మిస్తున్నారు. సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, రాధికాపతి దాస్ ప్రభు, సాయి విజయేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. బాలినేని శ్రీనివాసరెడ్డి టీమ్ అందరికీ షీల్డ్‌లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ,అన్నపూర్ణమ్మ అయిన డొక్కా సీతమ్మ గురించి ఇంతకు ముందు ఎవరికీ పెద్దగా తెలీదు. పవన్ కల్యాన్ వల్ల ఆమె పేరు ఇప్పుడు అందరికీ తెలిసింది. ఏ సమయంలో అయిన ఆమె వండి వార్చి వడ్డించేదని చెబుతుంటారు. అలాంటి వ్యకి కథతో సినిమా చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రాలో మధ్యాహ్నం పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయం.

పవన్‌కల్యాణ్‌గారి స్ఫూర్తితో నేను కూడా ఒంగోలులో డొక్కా సీతమ్మ పేరున అన్నదానం మొదలుపెడతారు. ఈ సినిమా విషయానికొస్తే.. ఇలాంటి మంచి వ్యక్తి కథలు జనాలకు తెలియాలి. పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా విజయవంతం కావాలి. ఇలాంటి ఆదర్శవంతమైన చిత్రాలు నేటి సమాజానికి అవసరం అని అన్నారు.డొక్కా సీతమ్మ పాత్రధారి శివిక మాట్లాడుతూ,నా తొలి చిత్రమది. నటిగా లాంచ్ అవ్వడానికి ఇంతకన్నా మంచి టీమ్ దొరకదు. అద్భుతమైన పాత్ర ఇచ్చారు. న్యాయం చేశాననే అనుకుంట న్నా అన్నారు. వి. సముద్ర మాట్లాడు తూ,డొక్కా సీతమ్మగారి జీవిత కథ ఈ సినిమా.ఇలాంటి సినిమాలు తీయడంకొందరు నిర్మాతలకే దక్కుతుంది. ఈ నిర్మాతలకు జీవిత కాలం చెప్పుకునే సినిమా అవుతుంది.ఇందులో సీతమ్మ గారి భర్తగా నటించడం అదృష్టం. నేను ఎంతోమంది స్టార్‌లను డైరెక్ట్ చేశాను. కానీ సినిమా లో నటించడం ఆనందంగా ఉంది. దర్శకుడు సురేశ్ బాగా తీశాడుఅని అన్నారు.

దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లా డుతూ, మంచి టీమ్ కుదిరింది. నా టీమ్ బాగా చేసిందని చేను చెప్పను. తెరపై వాళ్ల పెర్‌ఫార్మెన్స్ చూసి ప్రేక్షకులే చెబుతారు. మంచి సినిమా తీశానని ,ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మకంగా చెప్పగలను అని అన్నారు. నిర్మాతలు మాట్లా డుతూ, సినిమా పూర్తయింది. గుమ్మడి కాయ కొట్టేశాం. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసి సినిమాను విడుదల చేస్తాంఅని అన్నారు.నటీనటులు సాంకేతిక నిపుణులు: సముద్ర, శివిక, కుసుమ, సుప్రియ, నవీన్ మట్టా, రోహిల్,దిల్,రూపేష్, వైష్ణవి,సిరాజ్, ఖాదర్ గోరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎం. నాగేశ్వరి,సంగీతం: సాకేత్ వేగి, కెమెరా: ఆర్యసాయి కృష్ణ,డైలాగ్స్: రాంప్రసాద,పి.ఆర్.ఓ: విఆర్ మధు, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సురేష్, లంకలపల్లి.

**టాలీవుడ్‌లో** తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'పరద్దా ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్‌కు రెడీఅయింది. ఈ సినివ ానాను దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేస్తుండగా అందాల భామ అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన




## పరదాపై పూర్తి కాన్ఫిడెన్స్.. వెనకడుగు వేయనంటున్న అనుపమ

ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. ఇక ఈ సినిమాను ఓ సామాజిక అంశంతో దర్శకుడు తెరకెక్కించినట్లు ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా కథపై చిత్ర యూనిట్ పూర్తి ధీమాగా ఉన్నారు. అందుకే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను తామే నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. అయితే, ఇదే విషయంపై తాజాగా అనుపమ కూడా ఓ క్లారిటీ ఇచ్చింది. తమ సినిమా కంటెంట్‌పై తాము పూర్తి నమ్మకంగా ఉన్నామని.. అందుకే పీఆర్ ప్రమోషన్స్ కాకుండా తామే చేసుకుంటున్నామని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. దీంతో ఈ సినిమాపై ఆమె ఎంత కాన్ఫిడెంట్‌గా ఉందో అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని ఆగస్టు 22న గ్రాండ్ రిలీజ్ చేస్తుండగా యూఎస్‌లో ఆగస్టు 21న ప్రీమియర్స్ వేస్తున్నారు.

# తెలియకుండానే ఖర్చు ..



ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కనిపించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సులు వెంట బెట్టుకొచ్చేస్తారు. అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తున్నా యనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?

కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అనుకూలించక కొనలేరు కొందరు. అతలా మనసులో నాటుకుపోతుందేమో.. సొంతంగా సంపాదించడం మొదలు పెట్టాక తెలియకుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అలమరాలు నింపేస్తారుగా అంటే.. దానికీ కారణముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వాసంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణులను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోక పోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైనట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు. బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించాలనుకుంటారు. తీరా ఏ కాటుకో, మరేదో కనిపించదు.. చూసేవాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండాలన్న తాపత్రయంలో తెలియకుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు..

ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తులకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరిష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసుకోవడం ఒక్కటే మార్గం. ప్రయత్నిస్తారా మరి?

# భారతీయ వీరనారి అహల్యాదేవి హోల్కర్




ప్రస్తుతం మహారాష్ట్రాలో ఉన్న అహల్యానగర్ జిల్లాకు చెందిన చోండీ గ్రామంలో పాటిల్ లేదా చీఫ్ అయిన సుశీల మంకోజీ షిండే దంపతులకు 31 మే 1725న జన్మించింది **అహల్యాబాయి.** నాటి కాలంలో బాలికలు పాఠశాలకు వెళ్లే వారుకానప్పటికీ తల్లితండ్రుల చొరవతో చదవడం, రాయడం నేర్చుకుంది. నిరాడంబర కుటుంబంలోంచి ఎదిగిన 8 ఏండ్ల అహల్యాబాయి ఆలయ సేవలను, భక్తిని, ప్రవర్తనను గమనించిన మాల్వా ప్రాంత సైనిక కమాండర్ మల్హార్ రావు వెంటనే తన 10 ఏండ్ల కుమారుడు ఖండేరావుకు తగిన వధువుగా ఎంపిక చేసుకొని వివాహం జరిపించారు. 1745లో ఆ యువ జంటకు మలేరావు అనే కుమారుడు, 1748లో ముక్తాబాయి అనే కూతురు జన్మించారు.

**మహారాణిగా ఎదిగిన:** 1754లో కుంబేర్ ముట్టడి సమయంలో జరిగిన ఫిరంగుల కాల్పుల్లో ఖండేరావు మరణించగా నాటి ఆచారం ప్రకారం సతీ సజీవ దమనం చేసుకోవడానికి సిద్ధపడిన అహల్యాబాయిని మామ గారైన మల్హార్‌రావు ఒప్పించి తన కోడలిని కాపాడారు. విధవరాలైన అహల్యాబాయికి రాజ నీతి, రాజ్య పాలన, యుద్ధ నైపుణ్యాలు, ప్రజా సంక్షేమాల్లో శిక్షణ ఇవ్వడంతో ఆమె రాజ్య వ్యవహారాలను చక్కగా చూసుకోవడంజరిగింది. 1766లో మామగారైన మల్హార్‌రావు మరణించడంతో తన కుమారుడు మలేరావు రాజ్య బాధ్యతలను తీసుకోవడం, మానసిక అనారోగ్యంతో తన కుమారుడు మరణించడంతో దెబ్బ మీద దెబ్బ పడినట్లు అహల్యాబాయిని సమస్యలు వెంటాడాయి. నాడు స్త్రీలను రాజ్య పాలనకు అనర్హులుగా పరిగణించాడే వారు. కాని అహల్యాబాయి శక్తి, యుక్తి, పాలనా పటిమ, ప్రవృత్తిలాంటి పలు సామర్థ్యాన్ని గుర్తించిన నాటి మరాఠా ముఖ్యులు ఆమె సింహాసనం స్వీకరించడానికి అంగీకరించడం విశేషం. మహారాణిగా అహల్యాబాయి హోల్కర్ మహారాణిగా పదవి చేపట్టిన తర్వాత తన సైన్యాన్ని ఆధునీకరిస్తూ బలోపేతం చేయడం, దౌత్య సంబంధాలను పటిష్ట పరచడం,పరిపాలనలో తనదైన ముద్రను చూపడంతో పాటు నిర్మాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చేది. ఆమె సమర్థవంతమైన పాలనలో ప్రజలు శాంతి, స్థిరత్వం, పురోగతి, ఆధ్యాత్మిక వికాసం లాంటి అంశాలను రుచి చూడగలిగారు. ప్రజలతో మమేకం అవుతూ వారి యోగక్షేమాలు చూసుకుంటూ రామరాజ్య స్థాపన చేసిన అహల్యాబాయి మహారాణి నాటి ప్రజల ఆరాధ్య దైవంగా మారిపోయారు. నాడు మహిళలు పాటించే పర్దా లేదా స్త్రీల ఏకాంతవాసం ఆచారాన్ని పాటించకుండా ప్రజలతో నేరుగా ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉండేది. వివాదాల పరిష్కారం కోసం కోర్టులను కూడా స్థాపించడం అహల్యాబాయి మహారాణికి మాత్రమే ప్రత్యేకం. యుద్ధ భూమిలో తనసామర్థ్యాన్ని ప్రదర్శించిన ఒక సామాన్య వ్యక్తికి తన కూతురును ఇచ్చి వివాహం జరిపించడం అహల్యాబాయి దార్శనికతకే నిదర్శనం.

**దేవాలయాల పునరుద్ధరణ:** మహారాణిగా అహల్యాబాయి అనేక కోటలు, రోడ్లు, బావులు, ధర్మశాలలు, హిందూ దేవాలయాలు, విశ్రాంతి గృహాలను నిర్మించడంతో పాటు నర్మదా నది ఒడ్డున తన రాజధానిగా మహేశ్వర్(శివుని నివాసం, నేటి మధ్యప్రదేశ్‌లో)ను నిర్ణయించింది. అనేక మంది కళాకారులు, శిల్పులకు ఉపాధి కల్పించడమే కాకుండా వారణాసి, ఘృష్ణేశ్వర్, త్రయంబక్, గయా, పుష్కర్, ద్వారక, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, మథుర, శ్రీశైలం, బృందావన్, నాథద్వారా, బద్రీనాథ్, కేదార్‌నాథ్ లాంటి పలు ఆలయాలను పునర్నిర్మించడం జరిగింది. శివుడికి నివాళిగా దేశవ్యాప్తంగా జ్యోతిర్లింగాలను పునరుత్థానం చేసింది. మొగుల్ చక్రవర్తి ఔరంగాజేబు కాశీ ఆలయాన్ని నాశనం చేసిన శతాబ్దం తర్వాత, ఆమె 1780లో కాశీ ఆలయాన్ని పునర్నిర్మించింది. మహేశ్వర్‌లో వస్త్ర పరిశ్రమను స్థాపించడం జరిగింది. 13 ఆగష్టు 1795న అహల్యాబాయి హోల్కర్ మహారాణి మరణించడంతో మల్హార్ రావు దత్తపుత్రుడు తుకోజీ రావు సింహాసనం అధిష్టించిన రెండు ఏండ్ల తర్వాత తన కుమారుడు జస్వంత్ రావుకు సింహాసనం అప్పగించారు. 1804లో బ్రిటీష్ వారితో యుద్ధంలో ఓడిపోయిన చివరి హోల్కర్ పాలకుడిగా మిగిలి పోయారు. మహారాణి అహల్యాబాయి హోల్కర్ బహుముఖ ప్రజ్ఞకు గుర్తుగా ఇండోర్ విమానా శ్రయానికి అహల్యాబాయి హోల్కర్ విమానాశ్రయంగా, ఇండోర్‌లోని విశ్వవిద్యాలయానికి దేవి అహల్యాబాయి యూనివర్సిటీగా, సోలాపూర్‌లోని విశ్వవిద్యాలయానికి పుణ్యశ్లోక్ అహల్యాదేవి హోల్కర్ యూనివర్సిటీగా పేరు పెట్టడం జరిగింది. పాలనలో దాతృత్వం, సామాజిక సంస్కరణలు, కళలు, సంస్కృతికి మద్దతుగా నిలిచిన అహల్యాబాయి నేటి ఇండోర్ నగర అభివృద్ధికి నాడే పటిష్ట బీజాలు నాటారు. వితంతువులకు ఆస్తి హక్కు, మహిళా సాధికారతలకు పెద్ద పీట వేశారు. రాజమాత అహల్యాదేవి హోల్కర్‌గా ప్రసిద్ధి గాంచి భారత స్వాతంత్ర్యానికి ముందు అత్యంత శక్తివంతమైన మహిళగా రుజువు చేసుకున్నారు. తత్వవేత్తగా, మహారాణిగా, సమర్థురాలైన పాలకురాలిగా కీర్తించబడిన అహల్యాబాయి భక్తురాలిగా, ధైర్యం కలిగిన నాయకురాలిగా కీర్తించబడ్డారు. ఆమె విలక్షణ సుపరిపాలన, సామాజిక సంస్కరణలు, సైనిక విజయాలను విస్మరించిన నాటి పాలకులు చరిత్ర పుస్తకాల్లో అహల్యాబాయి హోల్కర్ ప్రస్తావనలకు చాలా తక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అహల్యాబాయి 300వ వర్ధంతి సందర్భంగా నేటి యువత, ముఖ్యంగా యువతులు ఆమె జీవిత చరిత్రను ఆకళింపు చేసుకొని ఆమె చూపిన బాటలో పయనించాలని కోరుకుందాం.

- బి.ఎం.ఆర్

# ఎంత డిటర్జెంట్ వాడుతున్నారు?




**దుస్తులు చేత్తో ఉతుకుతున్నా, వాషింగ్ మెషీన్లో వేస్తున్నా... మోతాదుకు మించి డిటర్జెంట్ వాడొద్దు. అలా చేస్తే డబ్బుతోపాటు వనరుల్నీ వృథా చేస్తున్నట్టే!**

బట్టలకు మురికి, చెమట, మరకలు ఎక్కువగా పడితే చేత్తో ఉతికినా, వాషింగ్ మెషీన్లో వేసినా డిటర్జెంట్ కాస్త ఎక్కువ వేయడానికి చూస్తాం. ఈ అదనపు డిటర్జెంట్ వల్ల అదనపు శుభ్రత లభిస్తుందన్న ఆలోచనతో ఇలా చేస్తాం. నిజానికి దీనివల్ల లాభంకంటే నష్టమే ఎక్కువ. ఎక్కువ డిటర్జెంట్ వాడటంవల్ల నురుగు అధికంగా తయారవుతుంది. కానీ దాన్ని పోగొట్టడానికి అవసరమైనట్లు వాషింగ్మెషీన్ ఎక్కువసార్లు తిరగలేదు. మెషీన్ లోపల దుస్తులు ఒకదానికొకటి రుద్దుకోవడంవల్లనే వాటికుండే మురికి పోతుంది. ఎక్కువ డిటర్జెంట్ ఉండటంవల్ల దుస్తులు అలా రుద్దుకోకుండా జారిపోతాయి. దాంతో అది బట్టలపైనా, వాషింగ్ మెషీన్లోనూ మిగిలి పోతుంది. చేత్తో ఉతికినప్పుడు ఎక్కువ డిటర్జెంట్ ఉంటే ఎక్కువ నీటిని ఉపయోగించాల్సి వస్తుంది. దీనివల్ల నీరు, విద్యుత్ వృథాతోపాటు పర్యావరణానికీ నష్టమే. ఎక్కువ డిటర్జెంట్ సరఫరా ఎలా తెలుస్తుందంటారా? ఉతకడం కాస్తా ఉంటాయి, దుస్తులను పట్టుకుంటే జిడ్డుగా, చేతికి అంటుకుంటున్నట్లు. బట్టలు రంగులు పోయి త్వరగా వెలిసిపోతాయి. సాధారణంగా ఒక లోడ్ వేసేటప్పుడు టేబుల్ స్పూన్ లిక్విడ్ డిటర్జెంట్ లేదా పావు కప్పు పౌడర్ వేయాలి. జాగ్రత్తగా గమనిస్తే తక్కువలో ఎంత వేయొచ్చో మీకే నిర్ధారణ అవుతుంది.

**చెలి చిట్కా** చపాతీలు చేసేటప్పుడు గోధుమపిండిలో నీళ్లకు బదులుగా పాలు కలిపి చపాతీలు చేసి చూడండి చాలా రుచిగా ఉంటాయి.

# స్నేహితురాలు ఉండాల్సిందే..



పనిలో బిజీగా ఉన్నా, కుటుంబ బాధ్యతల్లో పడిపోయినా కొంతమంది అమ్మాయిలు మొదట త్యాగం చేసేది స్నేహితులనే కానీ, మనల్ని మన మలుచుకోవాలన్నా, భావోద్వేగాలను పంచుకోవాలన్న స్నేహానికి మించిన బంధం ఏముంటుంది చెప్పండి. నిజానికి అమ్మాయిల మధ్య ఉండే స్నేహం ఒకింత ప్రత్యేకమైంది. ఎందుకంటే, మనసువిప్పి మాట్లాడుకోవడానికి ప్రతిఒక్కరికీ ఓ స్నేహితురాలు ఉండాల్సిందే. యూసిఎల్ఎ పరిశోధన ప్రకారం, మహిళలకు ఒత్తిడి కలిగినప్పుడు.. దాన్ని ఎదుర్కోవడంలో భాగంగా మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిలో ఆక్సిటోసిన్, ఈస్ట్రోజన్ కొన్ని. అవే మనం పిల్లలతో ఆడుకునేలా, ఇతర మహిళలతో స్నేహం చేయడానికి కారణమవుతాయట. దాంతో ఒత్తిడి దూరమై ప్రశాంతంగా ఉండగలుగుతాం. అయితే, ఈ కామింగ్ ఎఫెక్ట్ మగవారిలో ఉండదట. ఎందుకంటే వాళ్లు ఒత్తిడికి గురైనప్పుడు టెస్టోస్టిరాన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తయ్యి, ఆక్సిటోసిన్ ప్రభావాన్ని తగ్గిస్తుందట. కాబట్టి, ఒత్తిడి ఎదురైనప్పుడు అబ్బాయిలూ, అమ్మాయిలూ వేరుగా స్పందిస్తారట. అంతేకాదు, స్నేహితులతో ఎక్కువ సమయం గడిపే మహిళల్లో వయసు పైబడ్డాక వేధించే శారీరక బలహీనతలు వచ్చే అవకాశం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధనలో తేలింది. అంతేనా, మన భావాలు పంచుకునే స్నేహితులు లేకుంటే, ఒత్తిడి గూడుకట్టుకు పోయి బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయట. ఇక, సుమారు తొమ్మిదేళ్లపాటు స్నేహితులతో నాణ్యమైన సమయం గడిపిన వారిలో మరణించే ప్రమాదం 60శాతానికి పైగా తగ్గిపోతుదనీ పరిశోధనలు చెబుతున్నాయి. దీన్నిబట్టి దీర్ఘాయుష్షును అందించే జీవనమంత్రం స్నేహమే అని అర్థమవుతుంది.

# క్యాలీఫ్లవర్ పకోడీ

**కావలసిన పదార్థాలు :** చిన్నగా తుంచిన క్యాలీఫ్లవర్ పూలు–రెండు కప్పులు, శనగపిండి–కప్పు, ఉప్పు, పసుపు–పావు చెంచా చొప్పున, అల్లం వెల్లుల్లి ముద్ద–అరచెంచా, కొత్తిమీర తరుగు చారెడు, కచ్చాపచ్చాగా నూరిన పచ్చిమిర్చి–చెంచా, నూనె–వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ఒక పాత్రలో శనగ పిండి,ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూరిన పచ్చిమర్చి, కొత్తిమీర తరుగు వేసి కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ కొంచెం గట్టిగా కలుపుకోవాలి పూలను పిండిలో ముంచి తీసి కాగిన నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. కమ్మటి క్యాలీఫ్లవర్ పకోడీ చిన్నా పెద్దా అందరికీ నచ్చుతాయి.



# వానలో పిల్లలు జాగ్రత్త !

చిటపట **చినుకుల్లో తడవడం.. బురద నీటిలో** గంతులేయడం. పారే నీటిలో పడవలు చేసి వదలడం! ఎంత వద్దన్నా చిన్నారులు చేసే పనులే ఇవి. నిజానికి నీటితో తనివితీరా ఆడుకోవచ్చనే ఈ కాలం అంటే ఇష్టపడతారు కూడా. వర్షాకాలమంటే వానలేనా..వాటితో మోసుకొచ్చే అనారోగ్యాలూ బోలెడు. వాటి బారిన మన పిల్లలు పడొద్దంటే..



**నీళ్లు గుర్తుచేయండి...** వాతావరణం చల్లగా ఉంటే మనకే నీళ్ల సంగతి గుర్తుండదు. ఇక పిల్లల మాట వేరే చెప్పాలా? అలాగని అశ్రద్ధ చేయొద్దు. తప్పక తాగించండి. అప్పుడే శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. ఈ కాలంల నీళ్లే డయేరియా, కలరా వంటి అనారోగ్యాలకు ప్రధాన కారణం. కాబట్ట, శుభ్రమైన వాటికే ప్రాధాన్యమివ్వండి. అవసరమైతే కాచి వడకట్టి ఇవ్వండి. చలిగా ఉంటే గోరువెచ్చని నీటిని తాగిస్తే ఇంకా మంచిది. గొంతు ఇన్‌ఫెక్షన్లు, జలుబు, దగ్గు వగైరా దరిచేరకుండానూ ఉంటాయి.

**ఆహారం జాగ్రత్త...** ఈ కాలం జంక్‌ఫుడ్, బయటి ఆహారాలకు చిన్నారులను దూరంగా ఉంచండి. పొరపాటున పాడైన నిల్వ ఉన్న ఆహారం తిన్నారంటే అనారోగ్యాల బారిన పడతారు. కాబట్టి ఇంటి భోజనానికే ప్రాధాన్యమివ్వండి. వేడి వేడి సూపులు, పాలు పెరుగు స్మూతీలు, వంటివీ ఇవ్వాలి. కాలానికి అను గుణంగా దొరికే పండ్లు, కాయగూర లను ఎక్కువగా తినిపించండి. ముఖ్యంగా సి విటమిన్ ఎక్కువగా దొరికే నిమ్మ, నారింజ, జామ, క్యారెట్ వంటివాటికి ఎక్కువ ప్రాధాన్య మివ్వండి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాను అందివ్వడమే కాదు, రోగ నిరోధకతను పెంచడంలోనూ సాయపడ తాయి. చల్లదనానికి స్లబ్ధుగా అనిపిస్తుంది. అలాగని ఊరుకుంటే ఆకలి మందగించడమే కాదు బద్ధకం గానూ తయారవుతారు. కాబట్టి, వ్యాయామం తప్పనిసరి. ఇంట్లోనే డ్యాన్స్, చిన్న చిన్న వ్యాయామాలు ప్లాన్ చేయండి. ఆటలూ ఆడనివ్వండి. అయితే బయటికే వెళ్లనీయొద్దు. బదులుగా ఇంట్లోనే బోర్డు గేమ్స్, పజిల్స్, క్రాఫ్ట్ వంటివి ఇస్తే మేలు. కథలు, యాక్టివిటీ పుస్తకాలు తెచ్చిస్తే బోరు కొడుతుందంటూ నస పెట్టరు.

# జీవితాంతం నేర్చుకోవాలి

**ఆధ్యాత్మికం**



ఆధ్యాత్మిక గురుస్వామి రామతీర్థ ఒకసారి ఓడలో జపాన్ బయల్దేరారు. అదే ఓడలో 90 ఏళ్ల జపాన్ దేశస్థుడు ఉన్నాడు. అంత వయసులోనూ ఆయన చైనా భాషలో ఏదో రాసుకుంటూ వేస్తున్నాడు. రామతీర్థ ఆశ్చర్యంగా ఆయన వద్దకు వెళ్లి 'మహాశయా! ఇంతవార్ధక్యంలోనూ ఏదో రాస్తున్నారు? ఏమైనా సాయం కావాలా? అనడిగారు. అప్పుడా పెద్దాయన 'అయ్యా' నేను చైనా భాష నేర్చుకుంటున్నాను. పలుకుతూ గనుక రాస్తే.. ఏ భాష అయినా చక్కగా ఉంటుంది కదా అని చిరునవ్వుతో సమాధానమిచ్చారు. ఈ వయసులో మీరు విశ్రాంతి తీసుకోకుండా ఇంత కష్టపడాలా? పైగా చైనా భాష చాలా కష్టమంటారు! అన్నారు. రామతీర్థ. ఆ కాగితాన్ని మడిచి, పక్కన పెట్టి.. జీవితమంటే ప్రవాహం, అది ఆగితే పాకుడు పడుతుంది. నిరంతరం సాగుతుండాలి. నేర్వాలన్న తపనే ఆ ప్రవాహాన్ని తేటగా ఉంచుతుంది. జ్ఞానం కూడా ఆధ్యాత్మికతలో భాగమే. బతికినన్నాళ్లూ ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉండాలి. ఇవి మాటలు కాదు.. మా జెన్ గురువు ప్రబోధాలు, అందుకే.. నేను సజీవంగా ఉన్నంత వరకూ నేర్చుకుంటూనే ఉంటాను అని వివరించారు. ఆ మాటలు విన్న స్వామి రామతీర్థకు ఓ కొత్తపాఠం. నేర్చుకున్నట్లయింది. రామకృష్ణ పరమహంస చెప్పిన ఎంత కాలం జీవిస్తానో, అంతకాలం నేర్చుకుంటూనే ఉంటాను అన్న బోధ మనసులో మెదిలింది.

# కెరియర్ మారాలంటే భయమా !

చేస్తోన్న ఉద్యోగం నచ్చడం లేదు. జీతం సరిపోవడం లేదు. రోజుకి పది కిలోమీటర్లు ప్రయాణం చేయలేకపోతున్నా. కొత్తగా, ఏదైనా ప్రయత్నించాలి. ఇలా వేరే ఉద్యోగం వెతుక్కోవడానికి కారణాలెన్నో. కానీ మారాలంటేనే భయం. రక్షణ, పనివేళలు, కొత్త బాధ్యతలు, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ లాంటి విషయాలను ఆలోచిస్తూ ఆగిపోతున్నారు మహిళలు. 'హ్యాపియెస్ట్ ప్లేస్ టు వర్క్' ఆర్గనైజేషన్ 2024లో విడుదల చేసిన నివేదికల ప్రకారం... మనదేశంలో దాదాపు 70 శాతం మంది మహిళలు పనిమీద, ఆఫీస్ వాతావరణం మీద ఆసక్తి లేకుండానే కార్యాలయాలకు వెళ్తున్నారట. వీరిలో 54 శాతం మంది ఉద్యోగాలు వదిలేయాలని కూడా అనుకుంటున్నారట. కానీ ఆది నుంచి మొదలు పెట్టాలంటే ఎవరికైనా కష్టమే. అందుకే చాలామంది ఉద్యోగినులు రాజీనామా చేయడానికి సంకోచిస్తున్నారట. అయితే, ఈ ఆలోచనలు ఇచ్చే ఒత్తిడి కన్నా వేరే దానికి వెళ్లడమే మంచిది అంటున్నారు కెరియర్ నిపుణులు. కాకపోతే, పక్కా ప్రణాళికతో ముందడుగు వేయమంటున్నారు.



# ఆ మాయలో పడ్డారో..

ఆ బుల్లి పెట్టెలో ఏ మాయ ఉందో కానీ, నెలల పిల్లాడైనా కళ్ల ముందు మొబైల్ కనపడితే దానివైపు సమ్మోహ్నంగా చూస్తాడు. ఆ రంగుల కాంతి సహజంగానే వారిని ఆకర్షించేస్తుంది. అంతెందుకు ఒక అబ్బాయికి ఏడాదే. ఫోన్ చకచకా వాడేస్తాడు. తనకు నచ్చిన వీడియోలు వాడే పెట్టుకుంటాడని గొప్పగా చెప్పుకొంటాం కానీ అది ఆ చిన్న బుర్రలపై చూపే చెడు ప్రభావం చాలానే. జపాన్‌కి చెందిన ఓ విశ్వవిద్యాయలం చేసిన అధ్యయనం.. ఫోన్‌కి అలవాటుపడ్డ రెండేళ్లలోపు చిన్నారుల్లో కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు కనిపిస్తున్నా యని చెబుతోంది. రోజులో గంటకు మించితే చుట్టూ ఉన్నవాళ్లతో గడపడానికీ చిన్నారులు ఇష్టపడటం లేదంటోంది మరో పరిశోధన. మరీ చిన్నపిల్లల్లోనే ఈ సమస్య కాస్త పెద్దవాళ్లకు పర్లేదు అనుకుంటున్నారేమో!



కాస్త ఆ ఫోన్ పక్కనపెట్టు అన్నప్పుడు పిల్లలు మనకే ఎదురు తిరగడం, ఏడవడం, అరవడం లాంటివి గమనించారా? అది వాళ్ల మెదడుపై చూపుతున్న తీవ్ర ప్రభావానికి నిదర్శనమే అంటారు నిపుణులు. ఫోన్ టివి, ట్యాబ్, కంప్యూటర్ అన్నీ ఈ కోవలోకి వచ్చేవే. చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని మనం చేతికందించే ఆ సాంకేతికత ఒత్తిడి, ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలకు కారణమవుతోంది.

**ఎలా దూరం చేద్దాం ?...** ఇంట్లో స్క్రీన్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేయండి. భోజనం, పడక గదుల్లో ఫోన్ వాడటం నిషిద్ధమ నండి. అయితే అది పెద్దవాళ్లూ పాటించాలి. వారానికోసారి మీరు 'డిటాక్స్ డే పాటించి, వాళ్లతో గడిపితే సరి. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని వాళ్లూ పాటిస్తారు. ఏమీ తోచడం లేదు అతి ఏదైనా ప్రమాదమే! పిల్లలు తెర సమయం కోసంచూపే సాకే ఇది. దాన్ని దూరం చేయడానికి ఇతర వ్యాపకాలను పరిచయం చేయండి. పుస్తకాలు చదివించండి. వాళ్లకు నచ్చినవి వాళ్లనే ఎంచుకోనిస్తే సరి. మరీ చిన్నపిల్లలైతే రంగు వేయడాన్ని ప్రోత్సహించొచ్చు. దెబ్బలు తగిలించు కుంటారు. అలర్జీలొస్తాయని ఆటలకు దూరం చేయొద్దు. ఆడనివ్వండి. నలుగురితో కలవనివ్వండి. శరీరానికి వ్యాయామం, సామాజిక నైపుణ్యాలూ అలవడతాయి. షాపింగ్‌కి వెళ్లినపుడో, ఇంటికెవరైనా అతిథులొస్తేనో మిసిగించకుండా ఉంటారనీ ఫోన్ చేతికిస్తాం. కానీ సైబర్ వలలో పడేది అప్పుడు. తీరా వాళ్లేదో తెలియక నొక్కినా, డబ్బులు పోయినా నిందిస్తూ కూర్చుంటాం. ఇల్లంతా చెత్త అనుకోకుండా బొమ్మలు, వాళ్ల మెదడును పరీక్షించే ఆటవస్తువులు, పజిళ్లు కొనిస్తే సరి. వీలుండే సంభాషణల్లో వస్తువుల ఎంపికలో వాళ్ల అభిప్రాయాలకీ చోటివ్వండి. ఖర్చు, నాణ్యత వంటివి చర్చిస్తే భవిష్యత్తులో వాళ్లకీ ఉపయోగపడతాయి. వద్దు అన్నవి పిల్లలను మరింత ఆకర్షిస్తాయి. అందుకే అవే కావాలంటారు. కాబట్టి, వద్దన్న రోజులో స్క్రీన్ సమయం ఇంతసేపే'నన్న నిబంధన పెడితే. అయితే అదీ గంటకు మించొద్దు. దీనికోసం సమయం పూర్తయ్యాక ఫోన్ దానంతట అదే ఆఫ్ అయ్యేలా, ఏం చూస్తున్నారో అన్న బెంగ లేకుండా పేరెంటల్ కంట్రోల్ యాప్‌లు ప్రయత్నించవచ్చు.

# వరల్డ్ గేమ్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు సౌరవ్, శివం

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్-2025లో భారత్ క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా, కమల్ చావ్లా, నటాషా చేతన్ ఎలిమినేట్ అయ్యారు. ప్రపంచ క్రీడల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న మంగళవారం భారత క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా తమ తమ విభాగాల్లో క్వార్టర్ ఫైనల్స్ లో తమ స్థానాలను కైవసం చేసుకున్నారు. అయితే, వారి సహచర కమల్ చావ్లా, నటాషా చేతన్ ఓటమితో నిష్క్రమించారు. ఉత్కంఠభరితంగా సాగిన స్నూకర్ ప్రిలిమినరీ గ్రూప్ మ్యాచ్‌లో చివరి బ్లాక్ వరకు, సౌరవ్ కొఠారి, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డారిల్ హిల్ చేతిలో 1-2 తేడాతో ఓడిపోయినప్పటికీ, చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నాడు. హిల్, జాక్ కాస్కర్‌లతో జరిగిన త్రీవే టైలో అత్యుత్తమ ఫ్రేమ్ యావరేజ్ (+1) ఫలితంగా కొఠారి పురోగతి సాధించాడు. గతంలో కొఠారి చేతిలో ఓడిపోయిన కాస్కర్, హిల్‌ను 2-0 తేడాతో ఓడించి గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. హేబాల్‌లో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత శివమ్ అరోరా తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్వీడన్‌కు చెందిన కెవిన్ జరేకానిని 5-1 తేడాతో ఓడించి ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. మహిళల 6రెడ్ స్నూకర్‌లో మరో ఇద్దరు భారత క్యూయిస్టులు కమల్ చావ్లా, నటాషా చేతన్ ముందుకు సాగలేకపోయారు.

## మహిళల ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి దీప్తి

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బౌలర్ దీప్తి శర్మ రెండో స్థానానికి చేరుకోగా, బ్యాట్స్‌మెన్‌లో ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానానికి పడిపోయింది. పాకిస్థాన్‌కు చెందిన సాదియా ఇక్బాల్‌తో కలిసి ఆ స్థానాన్ని పంచుకున్న దీప్తి 732 రేటింగ్‌తో 2వ స్థానానికి ఎగబాకింది.





ఆస్ట్రేలియాకు చెందినఅన్నాబెల్ సదర్లాండ్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి. తొలిసారి టీ20 బౌలర్‌గా నంబర్ 1గా నిలిచింది. పాకిస్తాన్ మహిళలు 1-2 తేడాతో ఓడిపోయిన ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసిన తర్వాత ఇక్బాల్ రేటింగ్ పాయింట్లు కోల్పోయి అగ్రస్థానాన్ని వదులుకుంది. మార్చిలో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్లు తీసిన తర్వాత సదర్లాండ్ ఈ చిన్న ఫార్మాట్‌లో ఆడలేదు, కానీ ఆమె రేటింగ్ పాయింట్లు (736) మారలేదు. దీప్తి 387 రేటింగ్ పాయింట్లతో ఆల్‌రౌండర్ జాబితాలో వెస్టిండీస్‌కు చెందిన హేలీ మాథ్యూస్ (505), న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్ (434) తర్వాత మూడవ స్థానంలో నిలిచింది. స్టైలిష్ సౌత్‌పా స్మృతి మంధాన 728 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానానికి పడిపోయింది. ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కీవర్‌బ్రంట్ (731) తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 10 స్థానాలు ఎగబాకి టాప్ 10లో నిలిచింది. ఆమె ప్రస్తుతం 11వ స్థానంలో ఉంది. ఐర్లాండ్ ఆల్ రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 19వ స్థానానికి చేరుకుంది.



## సబలెంకాకు సిన్సినాటి టైటిల్

### ఎమ్మా రాడుకానుపై మారథాన్ విజయం

**న్యూఢిల్లీ:** ఎమ్మా రాడుకానుపై 7-6 (3), 4-6, 7-6 (5) తేడాతో మారథాన్ విజయం సాధించిన అరినా సబలెంకా సిన్సినాటి టైటిల్‌ను కాపాడుకుంది. మంగళవారం దాదాపు మూడు గంటల తొమ్మిది నిమిషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్ సబలెంకా కెరీర్‌లో నాల్గవ అతి ఎక్కువ సమయం కలిగినదిగా నమోదైంది. రాడుకాను వరుసగా ఎనిమిది పాయింట్లు గెలుచుకోవడం ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించి డబుల్ ఫాల్ట్ అయింది. వరుసగా నాలుగు గేమ్‌లను కోల్పోయిన తర్వాత, రాడుకాను సర్వీస్‌ను నిలబెట్టుకుని స్కోరును 4-3తో ముగించింది. సబలెంకా బ్యాక్‌హ్యాండ్ తప్పిదం తర్వాత, మ్యాచ్ ముప్పై నిమిషాల్లోనే, రాడుకాను స్కోరును 4-ఆల్‌తో సమం చేసింది. రెండు బ్రేక్ పాయింట్లను ఆదా చేసుకుని, రాడుకాను 5-4 ఆధిక్యంలో నిలిచింది. 5-ఆల్ వద్ద సర్వ్ చేస్తూ, రాడుకాను తన అత్యుత్తమ ఆటను ఆడి, భారీ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్, ఏస్‌తో ముగించింది. సబలెంకా కూడా టైబ్రేక్‌లోకి ప్రవేశించి రెండవ సెట్ ఆరు ఆటల పాటు స్థిరంగా సాగేలా చేసింది. అయితే రాడుకాను మూడు బ్రేక్ పాయింట్లు సంపాదించి చివరిదాన్ని గోల్‌గా మార్చే వరకు. రెండవ సెట్‌లో నమోదైన ఏకైక బ్రేక్ ఇది. మూడవ సెట్ వరుసగా ఏడు సులభమైన సర్వీస్ హోల్డ్‌లతో ప్రారంభమైంది. రడుకాను నాలుగు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి మొదటి సర్వ్‌ను కొట్టినా, సబలెంకా మూడవ సెట్‌లో ఎటువంటి విరామాలు లేకుండా సబలెంకా ముగించింది. దీంతో టైబ్రేకర్లలో ఆమె 11-0కి మెరుగుపడింది. ఆమె బుధవారం వైల్డ్ కార్డ్ టేలర్ టౌన్‌సెండ్‌పై 6-4, 6-1 విజేత అయిన జెస్సికా బౌజాస్ మనీరోతో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆడనుంది.

# టి20లో హ్యాట్రిక్ బౌలర్లు

### లిస్టులో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక.. టీమిండియాకు నో హ్యాట్రిక్ రికార్డు











**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ అంటేనే ఫాస్ట్ బ్యాటింగ్, ఫోర్లు, సిక్సర్లు. కానీ ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసినప్పుడు మ్యాచ్ మలుపు తిరుగుతుంది. అటువంటి అంతర్జాతీయ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించడం చాలా కష్టం. అయితే, ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించినప్పుడు, మ్యాచ్‌లో ఉత్కంఠ పతాక స్థాయికి చేరుకుంటుంది.
కొందరు బౌలర్లు ఇటువంటి అరుదైన ఘనత సాధించి చరిత్రలో తమ పేరును లిఖించుకున్నారు. ఈ అద్భుతమైన విక్టరీని సాధించి చరిత్ర సృష్టించిన టాప్ బౌలర్లు ఉన్నారు. టీ20 క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు దిగ్గజ బౌలర్లలో ఆస్ట్రేలియాకు చెందిన బ్రెట్ లీ ఒకడు. 2007లో బంగ్లాదేశ్‌పై తొలి టీ20 హ్యాట్రిక్ సాధించారు. అతని బౌలింగ్ వేగానికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ తలవంచక తప్పలేదు. ఈ రికార్డు ఇప్పటికీ బ్రెట్ లీ పేరు మీదే ఉంది.
అలాగే, 2009లో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జాకబ్ ఓరమ్, శ్రీలంకపై అద్భుతాన్ని సాధించాడు. అతని కచ్చితమైన యార్కర్లు, నియంత్రిత బౌలింగ్‌తో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లను వెనువెంటనే పెవిలియన్‌కు పంపించారు. ఈ జాబితాలో మరో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ కూడా ఉన్నారు. అతను 2010-11లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ సాధించాడు. ఫామ్‌లో ఉన్న యూనిస్ ఖాన్, మహమ్మద్ హఫీజ్, ఉమర్ అక్మల్ వంటి కీలక బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేసి పాకిస్తాన్‌ను కష్టాల్లోకి నెట్టాడు. శ్రీలంకకు చెందిన తిసారా పెరెరా, 2015-16లో భారత్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఒకే ఓవర్‌లో హార్దిక్ పాండ్యా, సురేశ్ రైనా, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలను అవుట్ చేయడం అతని కెరీర్‌లో చిరస్మరణీయమైన ఘట్టం. ఈ జాబితాలో చివరిగా, లసిత్ మలింగ ఉన్నాడు. తన అరుదైన బౌలింగ్ శైలి, యార్కర్లతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లసిత్ మలింగ, 2016-17లో బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత మరో వికెట్ తీసి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు సాధించి చరిత్ర సృష్టించారు.
ఇక, ఎక్కువమందిఆటగాళ్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక జట్ల నుంచి ఒక్కో బౌలర్ ఉన్నారు. ఈ విధంగా ఈ మూడు దేశాలు సమానంగా ఉన్నాయి. భారతబౌలర్లకు ఇప్పటి వరకు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో హ్యాట్రిక్ రికార్డు లేదు.

## బాక్సింగ్‌లో భారత్‌కు 27 పతకాలు

### అండర్ 19, 20లో 2, 4వ స్థానాలు



**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 19, అండర్ 22 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2025లో మొత్తం 27 పతకాలతో భారత్ ప్రచారం ముగిసింది.
10 రోజుల పాటు జరిగిన ఈ రెండు కేటగిరీల ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ అండర్ 19 స్టాండింగ్స్‌లో మొత్తం మీద రెండవ స్థానంలోను, అండర్ 22లో నాల్గవ స్థానంలో నిలిచింది. అలాగే అండర్ 19 గ్రూప్ విభాగంలో మూడు స్వర్ణాలు, ఏడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో సహా మొత్తం 14 పతకాలతో స్వదేశానికి చేరుతోంది. స్వర్ణాలలో ఉజ్బెకిస్తాన్ (ఏడు) కంటే రెండవ స్థానంలో ఉంది. ఇక అండర్ 22 బృందం నాలుగు రజత పతకాలను గెలుచుకుని మొత్తం 13 పతకాలతో తమ ప్రచారాన్ని ముగించింది. మహిళల 80+ కిలోల ఫైనల్లో రితిక ద్వారా ఏకైక స్వర్ణం లభించింది, అక్కడ ఆమె కజకిస్తాన్‌కు చెందిన అస్సెల్ టోక్టాసిన్‌ను ఓడించింది. చివరి రోజు ఉదయం సెషన్‌లో, మహిళల 57 కిలోల విభాగంలో యాత్రి పటేల్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖుమోరబోను మమజోనోవా చేతిలో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకోగా, 60 కిలోల ఫైనల్‌లో చైనాకు చెందిన యు టియాన్‌తో ప్రియా చేసిన పోరాటం 2-3 తేడాతో ఓడిపోయింది. పురుషుల 75 కిలోల ఫైనల్‌లో నీరజ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షావ్‌కట్జోన్ బోల్టేవ్ చేతిలో, 90+ కిలోల స్వర్ణ పతక పోరులో ఇషాన్ కటారియా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖలీమ్జోన్ మమసోలీవ్ చేతిలో ఓడి ఇద్దరూ రజత పతకాలు సాధించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో అండర్ 15, అండర్ 17 జట్లు కలిసి మొత్తం 43 పతకాలు సాధించాయి. అండర్ 15 పోటీలో భారత్ అత్యధిక స్వర్ణాలు సాధించింది. 15 బంగారు పతకాల పోరులో 10 కైవసం చేసుకుంది.

# వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలపై అమ్మకాల ఒత్తిళ్లు


**ముంబయి, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం నష్టాల్లోముగిసాయి. లాభాల్లో ప్రారంభం అయిన సూచీలు రోజంతా ఒత్తిళ్లకు లోనయ్యాయి. చివరికి నష్టాల్లోనే ముగిసాయి. ఫైనాన్షియల్, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావంచూపించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లలోఅమ్మకాలుసూచీలుపై ఒత్తిడినిపెంచాయి. జూలైనెలకు సంబంధించి భారత్ అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు. వడ్డీరేట్ల అంశాన్ని ఈ గణాంకాలుప్రభావితంచేస్తాయి. అమెరికా రష్యా మధ్య ఈనెల 15న జరగనున్న చర్చలపైనా ఇన్వెస్టర్లుఫోకస్ పెంచారు.



ఉక్రెయిన్ యుద్ధంపై ఇరువురు దేశాధినేతల భేటీలో ఎలాంటినిర్ణయం వెలువడుతుందన్న ఆసక్తికూడా పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 80,.508.51 పాయింటల్వద ప్రారంభం అయింది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ 80,997.67 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకివెళ్లింది. ఇంట్రాడేలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న సూచీలు చివరిలో అమ్మకాల ఒతిత్డఇతో 368.49 పాయింట్ల నష్టంతో 80,235.59వద్ద ముగిసింది. నిఫ్టీ97.65 పాయింట్లనష్టంతో 24,487.40 పాయింట్లవద్దస్థిరపడింది. డాలరుతోరూపాయి మారకంవిలువ 87.71 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలు బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, హిందూస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎటర్న ల్‌షేర్లు నష్టపోయాయి. మారుతిసుజుకి, టెక్‌మహీంద్ర, మహీంద్ర అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటాస్టీల్ కంపెనీలషేర్లు లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ మారెనకట్‌లో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 64 డాలర్లుగాట్రేడ్ అయితే బంగారం ఔన్స్ ఒక్కింటికి 3349 డాలర్లవద్ద కొనసాగింది.

## ప్రత్యక్ష పన్నువసూళ్లు 6.64 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ప్రత్యక్షపన్నుల నికరరాబడులు ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకూ 6.64 లక్షలకోట్లరూపాయలు వసూళ్లు అయ్యాయి. గత ఏడాదితోపోలిస్తే 3.95శాతం తగ్గినట్లు తేలింది. ఎక్కువగా రీఫండ్‌లు వెళ్లడం వల్లనే పనన్నురాబడుల్లో తగ్గుదల ఉందని ప్రభుత్వం మంగళవారం డేటా విడుదలచేసింది. కంపెనీలు, వ్యక్తులు, వృత్తినిపుణులు, ఇతర సంస్థలు చెల్లించినపన్నులు ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయి. నికర కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.2.29 లక్షలకోట్లుగా ఉంది. నాన్‌కార్పొరేట్ ట్యాక్స్ రూ.4.12 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను 22,362 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి ఆగస్టు 11 వరకూ చూస్తే కొంతమేర తగ్గుదలనమోదయింది.




మొత్తంగా నికర వసూళ్లు రూ.6.64 లక్షలకోట్లుగా ఉన్నాయి గత ఏడాది ఇదేకాలంలో 6.91 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈఏడాది తగ్గుదల నమోదయింది. ఇక రీఫండ్‌ల పరంగాచూస్తే పదిశాతం పెరిగాయి. రూ.1.35 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తేలింది. రీఫండ్‌లకు ముందు స్థూల పన్నువసూళ్లు రూ.7.99 లక్షలకోట్లుగా ఉన్నాయి. 1.87శాతం తగ్గి 8.14 లక్షలకోట్లుగా ఉంది. స్థూల వ స న్ను ల వ న వా ళ్ల లో కూ డా రీఫండ్‌లకారణంగానే తగ్గుదల ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం ప్రత్యక్షపన్నుల వసూళ్లు ఈ ఏడాది రూ.25.20 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా వేస్తోంది. గత ఏడాదికంటే 12.7శాతంపెరుగుతాయని చెపుతోంది. ఎస్‌టిటిద్వారా రూ.78వేల కోట్లు రాబట్టాలన్న టార్గెట్ విధించింది.


### మైక్రోఫైనాన్స్‌రంగానికి 220 బిలియన్ డాలర్ల

## క్రెడిట్ గ్యారంటీ అవసరం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని సూక్ష్మఫైనాన్స్ రంగం కేంద్ర ప్రభుత్వంనుంచి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్‌గ్యారంటీ మద్దతుఅవసరం అవుతుందని ఈ రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. దీనివల్ల మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల వృద్ధిపెరుగుతుందని అంచనావేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌లో బ్యాంకులనుంచి తీసుకున్న రుణాల్లో 75శాతం డిఫాల్ట్ గ్యారంటీ కవరేజ్ కేంద్రం ఇస్తే కొంతమేర కోలుకుంటుందని, మైక్రోఫైనాన్స్ సంస్థ సిఇఒ అలోక్‌మిశ్రా వెల్లడించారు. మైక్రోఫైనాన్స్ రుణపరపతి మార్చి 2024లో అత్యంత గరిష్టానికి వెళ్లింది. 4.3 లక్షలకోట్లరూపాయలు రుణపరపతినిచ్చినట్లు తేలింది. ఈ రంగంలో మొత్తం బకాయిలు రూ.3.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2024 జూన్‌తోపోలిస్తే 16.7శాతం తగ్గినట్లు మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చెపుతోంది. ఎలాంటి హామీలేని రుణాలకు మైక్రోఫైనాన్స్ పెట్టిందిపేరు. రుణగ్రహీతలకు రెండువేల డాలర్లకు తగ్గకుండా రుణపరపతి కల్పిస్తుంది. అందువల్లనే అల్పాదాయ రంగాల కుటుంబాలు మైక్రోఫైనాన్స్‌పై ఎక్కువ ఆధారపడుతున్నాయి. మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చీఫ్ వినీత్ ఛాత్రీ మాట్లాడుతూ ఈ స్కీం వల్ల బ్యాంకులకు రిస్క్‌తగ్గుతుందని, తక్కువ వడ్డీలకు మైక్రోఫైనాన్స్‌లకు రుణాలివ్వడం, రికవరీ కూడా సులువవుతున్నందున మైక్రోఫైనాన్స్‌కు క్రెడిట్ గ్యారంటీకి కూడా ప్రభుత్వం మద్దతిస్తున్నదని చెపుతున్నారు.



కరోనా కాలంలోకూడా మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీని సంరక్షించేందుకుగాను కేంద్రం 750 కోట్లరూపాయలు క్రెడిట్ సపోర్టు ఇచ్చింది. ప్రస్తుతం ఈ రంగానికి అధిక వడ్డీరేట్ల సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకోసం రుణపరపతిల్లో సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని ఆర్థికరంగ నిపుణులు సైతం చెపుతున్నారు.



## 312 బ్రోకరేజి సంస్థలపై సెబీ తనిఖీలు!

**ముంబయి, ఆగస్టు 12:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ 2025లో తనిఖీలు ముమ్మరంచేసింది. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించడంలో విఫలం అయిన బ్రోకరేజి సంస్థలపై నిఘా పెంచింది. ఈ ఏడాది ఇప్పటివరకూ 312 బ్రోకరేజి సంస్థలను తనిఖీచేసింది. గత ఏడాది ఇదేకాలంలో 146 సంస్థలను పరిశీలించింది. మొత్తం రీసెర్చి అనలిస్టులపైనా 149 ఇన్‌స్పెక్షన్లు నిర్వహించింది. 2024లో కేవలం 15 తనిఖీలుమాత్రమేచేసిన సెబీ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులపైనా 207 మందిపై తనిఖీలునిర్వహించింది. గత ఏడాది 21 మందిపైనే తనిఖీచేసింది. ఇక మ్యూచువల్‌ఫండ్ ఇన్‌స్పెక్షన్స్‌పరంగా చూస్తే స్థిరంగా ఉన్నాయి.
24 ఫండ్ సంస్థలపై తనిఖీలుచేసినట్లు సెబీవార్షిక నివేదికలో వెల్లడించింది. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్‌ఫరంగా సెబీ 287 విచారణలుచేసింది. ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌కేసులపై ఎక్కువ ఫోకస్‌పెంచి వీటిపైనే విచారణచేసింది. ఇక ధరల రిగ్గింగ్‌కేసులపరంగాచూస్తే గత ఏడాది 77 వరకూ ఉంటే సెబీ నిఘా వల్లనోఏమోకాని 61కి తగ్గాయి. ఇక స్టాక్‌ట్రేడింగ్‌లో సహేతకమైన విధానాలు అనుసరించకపోవడం నిబంధనలు ఉల్లంఘించడం వంటి వాటిపై 106 దర్యాప్తులుచేసింది. అదే గత ఏడాది 160 వరకూ చేసింది. స్టాక్ మార్కెట్లపై తరచూ ఇన్‌సైడర్‌ట్రేడింగ్, స్టాక్ ధరలను అనూహ్యంగాపెంచి రికార్డుల్లో చూపించడం, సంస్థల విలువలనుకూడా వాస్తవానికి భిన్నంగా చూపించడం వంటివి ఎక్కువ కొనసాగుతుంటాయి. వీటిని ఆసరాగాచూసుకుని స్టాక్‌బ్రోకరేజి సంస్థలు ఇన్వెస్టర్లను ఊరించడం ఆపై ఇన్వెస్టర్లు మోసపోవడం వంటివిజరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకే సెబీ ప్రతిఏటా తన జూలు విదిలిస్తోంది.



## జులై రిటైల్ ద్రవ్యోల్బణం 2.1%

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 1.55శాతంగా నమోదయింది. జూన్‌లో 2.1శాతం ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం జులైలో గణనీయంగా తగ్గింది. దీనితో వరుసగా తొమ్మిదోనెలలోకూడా ధరల సవరణకు మార్గం ఏర్పడింది. రిజర్వుబ్యాంకు వేసిన అంచనాలు 2-6 మధ్యలో ఉంటుందన్న అంచనాలకు కూడా తగ్గి నమోదుకావడం మంచిపరిణామంగా ఆర్థికనిపుణులు చెపుతున్నారు. 2017 జూన్‌తర్వాత మొదటిసారిగా అతితక్కువ ద్రవ్యోల్బణం నమోదయింది. పప్పుదినుసులు, రవాణా, కమ్యూనికేషన్, వెజిటబుల్స్, తృణధాన్యాలు, విద్య, కోడిగుడ్లు, చక్కెర వంటి వాటిధరలు తగ్గడమే ఇందుకుకారణం. అలాగే ఆహార ఉత్పత్తుల ధరలు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. వినియోగరంగ ఆహార ఉత్పత్తులధరలసూచీ సిఎఫ్‌పిఐ పరంగాచూస్తే మైనస్ 1.76శాతంగా జులైలో నమోదయింది. అంతకుముందునెలలో మైనస్ 1.01గా ఉన్న ఈ ద్రవ్యోల్బణం మరింతగాపెరిగింది. గ్రామీణ, పట్టణ ధరలపరంగా ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో జులైనెలకుగాను 1.72నుంచి 1.18శాతానికి దిగివచ్చింది. అలాగే పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణం 2.56 శాతంనుంచి 2.05శాతానికి దిగివచ్చింది. గ్రామీణప్రాంతాల్లో ఆహార ఉత్పత్తులదరలు మరింత క్షీణించాయి. మైనస్1.76గా ఉన్నాయని అంచనావేసింది. ఇక హెల్త్‌కేర్ వ్యయాలు కొద్దిగాపెరిగాయి. 4.57శాతంగా ఉంది. ఇంధనం, విదునయత్ వంటి కూడా కొంతమేర ఎగువకు నమోదయ్యాయి. 2.55శాతంనుంచి 2.67శాతంగా ఉన్నాయి. ఇక విద్య, రవాణా వ్యయాలు సరళం అయ్యాయి. విద్యరంగపరంగా 4.37శాతంనుంచి 4శాతం, రవాణాపరంగా 3.90శాతంనుంచి 2.12శాతానికి దిగివచ్చాయి. హౌసింగ్ వ్యయాలు స్థిరంగా ఉన్నాయి. 3.17శాతంవద్దనే నమోదయినట్లు తేలింది. ఇక కేరళలో అయితే అత్యధికద్రవ్యోల్బణం జులైలో 8.89శాతంగా నమోదయింద.ఇ జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ అంటే 3.77శాతం, పంజాబ్‌లో 3.53శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. ఇందుకు అనుగుణంగా అస్సాం, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలు ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదుచేసాయి.

## కుటుంబ వ్యాపారాల్లో గుప్తా, అగర్వాల్‌లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని టాప్ కుటుంబ వ్యాపార సంస్థల్లో అగర్‌వాల్, గుప్తా ఇంటిపేర్లే అధికంగా ఉన్నట్లు బార్‌క్లేస్‌ప్రైవేట్‌క్లయింట్స్, హరూన్ ఇండియా సంస్థలు వెల్లడించాయి. 2025 ప్రైవేట్‌క్లైయిట్స్ జాబితాలో ఎక్కువశాతం అగర్వాల్, గుప్తా కుటుంబాలే ఉన్నాయి. ఈ ఇంటిపేర్లతో చెరొక 12 కుటుంబాలున్నాయి. అనిల్ అగర్వాల్ హిందూస్థాన్ జింక్ 2.6 లక్షలకోట్లు ఉంటే అనిల్‌రాయ్‌గుప్తా హ్యావెల్స్ ఇండియా 97,400 కోట్లు విలువైన కంపెనీగా ఉంది. ఇక పటేల్ ఇంటిపేరుతో కూడా పదికుటుంబాలున్నాయి. పంకజ్‌పటేల్ జైడస్‌లైఫ్‌సైన్సెస్ రూ.1.1 లక్షలకోట్ల విలువైన సంస్థగా నడుస్తోంది. ఇక జైన్‌కుటుంబాలుకూడా తొమ్మిది బిజినెస్ సంస్థలున్నాయి. వివేక్‌జైన్స్ ఐనాక్స్ జిఎఫ్‌ఎల్‌గ్రూప్ విలువలు రూ.57,600 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. కుటుంబ వ్యాపారాల్లో అగర్వాల్, గుప్తా, పటేల్ ఈ మూడుకుటుంబాలే ఎక్కువ ఉన్నాయి. కొన్ని తరాలుగా ఈ కుటుంబాలు బిజినెస్‌లో నిమగ్నం అయ్యాయి. ఆ తర్వాత మెహతా, గోయంకా, షా కుటుంబాలు కూడా ఐదేసి సంస్థలచొప్పున నడుపుతున్నాయి. టొరెంట్‌ఫార్మా, ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్, ఫైన్ ఆర్గానిక్ ఇండస్ట్రీస్ వంటివి ఉన్నాయి. ఇతరత్రా సింగ్; రావ్, దోషి ఇలాంటిపేర్లు కూడా ఉన్నాయి. రాజీవ్‌సింగ్ డిఎల్‌ఎఫ్ ఇపుడు రూ.2.1 లక్షలకోట్లతో ఉంది. విహెచ్‌పిఎల్ రావ్ కుటుంబంనుంచే వచ్చింది. ఎక్‌జై ఇండస్ట్రీస్ దోషి కుటుంబంనుంచి నడుపుతున్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ వానయపారసంస్థలు 130 లక్షలకోట్ల సంపదను భావితరాలకు బదలీచేయనున్నట్లు అంచనా. మొత్తం 71 కుటుంబాలు ఇప్పటికీ కుటుంబ వ్యాపారసంస్థలు నిర్వహిస్తున్నారుని బార్లేక్స్ ప్రైవేట్ బ్యాంక్ హెడ్ నితిన్‌సింగ్ చెప్పారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.